# పొంగులేటి కాంగ్రెస్‌లోకి వెళ్ళరు



**- భట్టి వక్రబుద్ధిని ప్రజలు నమ్మరు**

**- డాక్టర్ కోట రాంబాబు**

**మధిర ప్రభాతవార్త:**
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే అసత్య ప్రచారాన్ని జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు ఖండిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వంటి అసత్య ప్రచారాలు భట్టి విక్రమార్క సహజంగానే చేస్తారు. భట్టి ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా మధిర నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఆయన ఖండించారు. కోవర్టు రాజకీయాల వల్ల అదిష్టానం దగ్గర విశ్వాసనీయతను కోల్పోయిన భట్టి మతిభ్రమించి 2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త


ఆదివారం 22, జనవరి 2023 16 పేజీలు

# అవినీతి కిరణం

## ప్రభుత్వ ఖజానాకు గండి

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం అక్రమ ఇసుక రవాణాకు మూలకేంద్రంగా మారుతుంది. భద్రాచలం మండల పరిధిలో ఎటువంటి అనుమతులు కలిగిన ఇసుక క్వారీ లేకపోయినా ప్రతి రోజు పదుల సంఖ్యలో భారీ వాహనాలలో ఇసుక వస్తున్నది. గత సంవత్సర కాలం నుండి భవన నిర్మాణాలు మహానగరాన్ని మించి భద్రాచలంలో నిర్మిస్తున్నారు. వీటికి అవసరమైన వందలాది లారీల ఇసుక అక్రమ మార్గంలో రాత్రుళ్ళకు రాత్రుళ్ళు నిర్మాణపు ఇండ్ల వద్దకు చేరుతున్నాయి. ఇట్టి అక్రమంగా జీరో దందాలో తరలి

- ఈ ఇసుక క్వారీ పూర్తి అవినీతిమయం
- జీరో దందా
- అధికార పార్టీ నాయకుల అండదండలు
- జిల్లాలోనే అతిపెద్ద కుంభకోణం
- సొసైటీ ముసుగులో రెచ్చిపోతున్న లిక్కర్‌డాన్
- నిబంధనలకు అధికారుల సాక్షిగా పాతర
- అవినీతి ప్రశ్నించే అధికారులే కరువయ్యారా ..?
- ఫిర్యాదులపై నామమాత్రపు తనిఖీలు
- కలెక్టర్ గారూ.. ఈ ఇసుక క్వారీపై విచారణ జరపండి : ప్రజా సంఘాలు



వివరాలు 2లో..



2లో..

# గట్టు ఇరిగేషన్‌లో గుట్టు

**రూ.1064 కోట్ల ప్రజాధనం గోదారిపాలు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
రుద్రంకోట ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరు వినని తెలుగువారుండరు. దీని ప్రయోజనాలకోసం 2007-2012 సంవత్సరాల మధ్య కాలంలో భూమిలో పాతిన ఖరీదైన పైపుల్ని, ఇప్పుడు ఇరిగేషన్ వారే తవ్వి పట్టుకుపోతున్నారు. రుద్రంకోట వద్ద గోదావరి నదికి ఈవలి ఒడ్డునుంచి నీటిని భారీ విద్యుత్ మోటార్ల సాయంతో డ్రా చేసుకుని, అక్కడినుంచి చాలాభాగం అండర్‌గ్రౌండ్ పైపులద్వారా ఆ జల నిధులను పారించడం కోసం వీటిని ఆరోజుల్లో భూమిలో పాతేశారు. ఆ బాపతు పైపులను కొద్దిరోజులుగా, అధికారికంగానే తరలించుకు పోతుండటంతో.., ప్రజలందరి దృష్టీ దీనిమీద పడింది. అందరిలోనూ అనేక అనుమానాలు. వీటిని దాటించేస్తున్న వారెవరు ? ఇందుకు ప్రభుత్వ అనుమతి ఉన్నదా లేదా ? రుద్రంకోట లిఫ్ట్ బడ్జెట్‌లో తయారైన వీటిని మరో చోట వినియోగించిమళ్ళీ కొత్తగా బిల్లులు డ్రా చేస్తారా ? అసలు వీటిని ఎక్కడికి తరలిస్తున్నారు ? అనే ప్రశ్నలపై ప్రజలకు

- ఇందిరాసాగర్ పైపులు వనపర్తికి
- పాతిన వాటిని తవ్వి పట్టుకుపోతున్నారు
- ఆంధ్రా బోర్డర్ దాకా సాగిన తవ్వకాలు
- అనుమతికి మించి తరలిస్తున్నట్లు అనుమానాలు
- అదేమీ లేదంటున్న అధికారులు





10లో...

## లబ్దిదారుడికి చేరిన ట్రాక్టర్ ట్రక్కు

- బాధితుల కళ్లల్లో విరబూసిన ఆనందం
- 'వార్త' కథనంతో వెనక్కి వచ్చిన ట్రక్కు
- తోక ముడుచుకున్న అధికార పార్టీ నాయకులు

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**
నిజాన్ని నిర్భయంగా ప్రచురించి న్యాయం కోసం బాధితుడి పక్షాన 'వార్త' దినపత్రిక అండగా నిలిచింది. ఆరు నెలలుగా ట్రాక్టర్ ట్రక్కు లేక ఇబ్బంది పడుతున్న లబ్దిదారుడిని పలకరించగా తన కన్నీటి గోడును 'వార్త' ప్రతినిధి ఎదుట వెళ్లబోసుకున్నారు. వారు ఉంటున్న ఇల్లు, వారి స్థితిని చూసి చలించిపోయేంత దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ప్రభుత్వం దళితబంధు



## మీ వెంటే...

**ఖమ్మం, ప్రభాతవార్త :**
మీ వెంటే ఉంటామని, మీ అడుగు జాడల్లోనే పయనిస్తామని, భవిష్యత్ రాజకీయాలకనుగుణంగా మీరు తీసుకునే నిర్ణయమే మూకు శిరోధార్యమని పేర్కొంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక మంది నాయకులు, కార్యకర్తలు, అ భిమానులు వందల సంఖ్యలో తరలివచ్చి 2లో...





2లో...

## ఘోర ప్రమాదం

- లారీ-కారు ఢీకొని నలుగురు మృతి
- ఇల్లెందు-మహబూబాబాద్ రహదారిలో సంఘటన
- మృతులందరూ ఫొటో గ్రాఫర్లే
- మరొకరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను హైదరాబాద్ తరలింపు

**ఇల్లెందు/ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త :**
ఇల్లెందు-మహబూబాబాద్ రహదారిలోని కోటిలింగాల క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. లారీ-కారు ఎదురెదురుగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఇల్లెందు ఆస్పత్రికి తరలించగా

# అవినీతి కిరణం

(మొదటి పేజీ తరువాయి..)

వస్తున్న ఇసుక భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న దుమ్ముగూడెం మండలంలోని రామారావుపేట ఇసుక క్వారీ నుండి చేరుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇంతే కాకుండా భద్రాచలం మీదుగా ప్రతిరోజు రాత్రి 10 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు పదుల సంఖ్యలో భారీ వాహనాల ద్వారా ఇసుక రవాణా కొత్తగూడెం, పాల్వంచ, ఖమ్మం,హైద్రాబాద్ పరిసర ప్రాంతాలకు తరలివెళ్తున్నాయి. నిబంధనల ప్రకారం టీఎస్‌డీఎంసీ అధికారులు నియమించిన సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే ఇసుక తరలింపు కొరకు చలానా చెల్లించిన లారీలకు అనుమతి పత్రాలను జారీ చేయాల్సి ఉంది. సాయంత్రం 5 గంటల తరువాత లారీల లోడిం గ్‌ను నిలిపి వేసి టిఎస్‌డీఎంసీ సిబ్బంది వెళ్ళిపోతారు. భద్రాచలానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారావుపేట ర్యాంపు 5 గంటలలోపు లోడింగ్ అయిన లారీ చేరుటకు గంటలోపు వ్యవధి పడుతుంది. కానీ రాత్రి 10 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 7గంటల వరకు ఇసుక లారీలు అదిక బరువుతో రోడ్ల పొడువునా నీరు కారుస్తూ వస్తున్నాయంటే దాని అర్థం ఏమిటని ప్రజాసంఘాలు అధికారులను ప్రశ్నిస్తున్నాయి. ఈ సొసైటీ రామారావుపేటకు చెందిన ఆదివాసీ సభ్యులకు జీవనోపాధి కల్పించుటకు సొసైటీగా ఏర్పాటు చేసి అట్టి సొసైటీ పేరుపై గోదావరి నదీ ఒడ్డున ఉన్న రేగుబల్లి గ్రామం వద్ద కేటాయించడం జరిగింది. ఈ సొసైటీని అధికార పార్టీ నాయకుల అండదండలతో చేజిక్కించుకున్న మద్యం వ్యాపారంలో పేరుపొందిన ఒక వ్యక్తి నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పూర్తి అవినీతిమయంగా మార్చేశాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-ప్రభుత్వ ఖజానాకు గండి**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అధికారుల అంచనాకు అందని భారీ కుంభకోణం ఇసుక అక్రమ రవాణాలో జరుగుతుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. నెలకు సుమారు రూ.50లక్షల అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ప్రబుద్దిడిపై చర్యలకు పూనుకోవాల్సిన అధికార పార్టీ నాయకులు ఇతడికి వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని, అదే పార్టీకి చెందిన స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. సొసైటీ సభ్యులను అన్యాయం చేస్తూ బయ్యారం మండలంకు చెందిన అధికార పార్టీ నాయకుడు, భద్రాచలంకు చెందిన మద్యం వ్యాపారి అదికారులను ప్రలోభాలకు గురిచేస్తూ యద్దేశ్చగా గోదావరి గర్భంలోనే భారీ యంత్రాలతో భారీ వాహనాలకు ఇసుక లోడ్ చేస్తూ లక్షలాది రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ జీరో మార్గంలో రాత్రుళ్ళు ఇసుక తరలించి దండుకుంటున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-అవినీతి ప్రశ్నించే అధికారులే కరువయ్యారా ..?**

దుమ్ముగూడెం మండలంలో గోదావరి పరివాహక ప్రాంతం రేగుబల్లిలో నిర్వహిస్తున్న రామారావుపేట ఇసుక క్వారీ గిరిజనేతర అక్రమ ఇసుక వ్యాపారుల కన్నుసన్నల్లో ప్రభుత్వ నిబంధనలను తృంగలో త్రొక్కుతూ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గిరిజనులకు జీవనోపాధి కల్పించడం కొరకు పదుల సంఖ్యలో గిరిజనులతో సొసైటీని ఏర్పాటు చేసి ఆసొసైటీ సభ్యుల ద్వారా గోదావరి రేవులో ట్రాక్టర్‌లకు ఇసుకను లోడ్ చేసి గోదావరి ఒడ్డులో ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్‌యార్డ్‌కు తరలించి అక్కడి నుండి టీఎస్‌డీఎంసీ అధికారుల ద్వారా విక్రయాలు జరుగుతాయి. సొసైటీ సభ్యులు ఒక ట్రాక్టర్‌లో 2.5 క్యూబిక్ మీటర్‌ల ఇసుకను లోడ్ చేసినందుకు రూ.300లు టీఎస్‌డీఎంసీ అధికారులు చెల్లించాల్సి ఉంటుంది. అసలు సమస్య ఇక్కడే ఉత్పన్నమవుతుంది. ఇసుక స్టాక్‌యార్డ్, గోదావరిలోనికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడానికి అయ్యేఖర్చు, ఇసుక లోడింగ్‌కు సొసైటీ సభ్యులకు చెల్లించాల్సిన నగదు ప్రభుత్వం నుండి ఆలస్యంగా విడుదల కావడంతో ఇటు ఖర్చులను పెట్టలేక, అటు చేసిన కూలీకి డబ్బులను ఆగలేక సొసైటీ సభ్యులు ఆర్థికంగా బలమున్న వ్యక్తులను సపోర్ట్‌గా చేసుకుని ఇసుక ర్యాంపులను నిర్వహిస్తున్నారు. దీనిని అదునుగా తీసుకున్న రామారావుపేట ఇసుక ర్యాంపు గుత్తేదారు, బయ్యారం మండలంలోని అధికార పార్టీకి చెందిన నాయకుడు భారీ అక్రమాలకు తెరలేపారు. ఈ ప్రబుద్ధులకు మండల, జిల్లా అధికారులు తోడు కావడంతో వీరి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రతి నిత్యం వారి ఆధీనంలో నిర్వహించాల్సిన ఇసుక క్వారీ నిర్వహణను టీఎస్‌డీఎంసీ అధికారులు, సిబ్బంది కళ్ళుండి చూడలేని కబోధ్దుల్లా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఇసుక స్టాక్ యార్డ్ వద్ద కానీ, ర్యాంపులో కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం, లారీ పర్మిట్ ప్రకారం, చలానా చెల్లించిన రుసుము ప్రకారం వే‌బ్రిడ్జ్ కాటా వేసి ఇసుక లోడ్ చేయాల్సిన టీఎస్‌డీఎంసీ సిబ్బంది కన్నుసన్నలతో బరువును అంచనా వేసి సమీపంలో ఎటువంటి వే‌బ్రిడ్జ్ కాటా లేకుండానే లారీలకు లోడ్ చేసి పంపించడం వెనుక లోపాయికారి ఒప్పందాలు ఏ స్థాయిలో నడుస్తున్నాయో అంచనా వేయవచ్చునని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇంత బహిరంగంగా భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న జిల్లా అధికారులు, అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అధికార పార్టీ నాయకులున్నారన్న భయమా ...? లేక వారి ఇచ్చే ముడుపులకు దాసోహం అవుతున్నారా ..? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

**-కలెక్టర్ గారూ .. ఈ ఇసుక క్వారీపై విచారణ జరపండి .. ప్రజా సంఘాలు**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామం రామారావుపేట ఇసుక క్వారీలో జరుగుతున్న జీరో దందా, నేరుగా గోదావరి గర్భం నుండే లారీలకు లోడ్ చేయడంపై వార్త పత్రికల్లో కథనాలకు స్పందించిన మైనింగ్ అధికారి క్వారీని పరిశీలించినా ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గుత్తేదారుడిని మందలించి పద్దతి మార్చుకోమని హెచ్చరించినట్లు సమాచారం. ఇటువంటి నామమాత్రపు తనిఖీలు నిర్వహించి మరింత అక్రమ ఇసుక వ్యాపారానికి ప్రోత్సహిస్తున్నట్లు మైనింగ్ అధికారుల పనితీరు కనిపిస్తుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. 2.20 లక్షల క్యూబిక్ మీటర్‌ల అనుమతి పొందిన ఈ ఇసుక క్వారీ నుండి ఇప్పటికి సుమారు 1,71,808.50 మెట్రిక్ టన్నుల ఇసుకను తరలించినట్లు సమాచారం. ఈ క్వారీ నుండి శనివారం ఒక్కరోజునే 162 మంది లారీ యజమానులు 4,832.50 మెట్రిక్ టన్నులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.32 నిమిషాల మధ్యలో చలానాలు కట్టి ఉన్నారంటే ఏ స్థాయిలో ఈ క్వారీ నుండి ఇసుక తరలించబడుతుందో అధికారులు అర్థం చేసుకోవాలి. ఇంతే కాకుండా రాత్రి 10 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు పదుల సంఖ్యలో లారీలు ఎటువంటి అనుమతులు లేకుండా భద్రాచలం, కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు తరలిపోతుందంటే ఇక్కడ లావాదేవీలపై జిల్లా అధికారులు దృష్టి కేంద్రీకరించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న గుత్తేదారుడికి వత్తాసు పలుకుతున్న మైనింగ్ అధికారులు సిబ్బందిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజాసంఘాలు కోరుతున్నాయి. గోదావరి నది నుండి సొసైటీ సభ్యులు ట్రాక్టర్‌ల ద్వారా స్టాక్ యార్డ్‌కు తరలిస్తున్న ఇసుక పరిమాణాన్ని, గుత్తేదారుడు లారీల ద్వారా లోడ్ చేసి అమ్ముతున్న పరిణామాలపై ఆడిటింగ్ అధికారులు చిత్తశుద్ధితో విచారణ జరిపితే నమ్మశఖ్యం కానీ, అంతులేని అవినీతి బాగోతాలు బయటపడుతుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

నిబంధనలను తుంగలో తొక్కి సాక్షాత్తు మైనింగ్ సిబ్బంది సమక్షంలోనే అక్రమ ఇసుక రవాణాపై నిర్వహించడంపై జిల్లా మైనింగ్ అధికారులను ప్రభాతవార్త పలు పర్యాయాలు చరవాణి ప్రయత్నించిన స్పందించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది.

# 'గట్టు' ఇరిగేషన్‌లో 'గుట్టు'

ఖచ్చితంగా సమాధానం కావాలి. ప్రభాతవార్త ఇందుకోసం ప్రత్యేకంగా ఈ బాధ్యతను తీసుకుని, ఈ తరలింపు నేపథ్యంపై ఆరాతీస్తే మళ్లీ కొత్త అనుమానాలు రేకెత్తే పరిస్థితులే ఎదురయ్యాయి. అత్యంత ప్రాధాన్యత గల దీని లోగుట్టు ఈవిధంగా ఉన్నది.

**రుద్రంకోట లిఫ్ట్ పుట్టుక నాటి సంగతులు:**

రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో..,నాటి స్థానిక శాసనసభ్యులు జలగం వెంకటరావు కృషితో ఈ బృహత్కార్యం రూపుదిద్దుకున్నది. జీఓ నెంబర్:249-ఐఅండ్‌సిఎడి డిపార్ట్‌మెంట్- తేది:30.12.2005 ద్వారా..,గోదావరి జలాలను ఖమ ్మం, పశ్చిమగోదావరి,కృష్ణా జిల్లాల్లోని లక్షకు పైగా ఎకరాలకు మళ్ళించి సస్యశ్యామలం చేయాలనేది సంకల్పం. దీనికోసం పైన సూచించిన ఉత్తర్వు ద్వారా ఈ మెగా లిఫ్ట్ ప్రాజెక్ట్‌కోసం ఏకంగా ఆనాడే రూ.1824 కోట్లు మంజూరయ్యాయి. పంప్‌హౌజ్‌ల నిర్మాణం-వినాయకపురం కేంద్రంగా అండర్‌గ్రౌండ్ పైపుల తయారీ-మామూలు హడావిడి ఉండేదికాదు. ఓ ఐదేళ్ళ పాటు రుద్రంకోట-తిరుమలకుంట గ్రామాల మధ్యలో ఇందిరాసాగర్ కోసం సాగిన వైభోగం అంతాఇంతానా. అంకంపాలెం సమీపంలోని మల్లెపూల వాగు దాకా భూమిలో భారీ పైపుల అమరికలు పూర్తయ్యాయికూడా. ఈ పైపుల డయా 3 మీటర్లు. 16ఎంఎం మందం. పొడవు 20 అడుగులు. ఎక్కడో భిలయ్ ఉక్కు కర్మాగారం నుంచి దీనికోసం స్టీల్‌ప్లేట్లను ఇక్కడికి దిగుమతి చేసుకునేవారు. అబ్బో..,చూడ్డానికి రెండుకళ్ళు చాలేవికాదు. ఇంతలో 2014లో రాష్ట్రం విడిపోయింది. ఎక్కడైతే ఈ ఇందిరాసాగర్ లిఫ్ట్‌కోసం గోదావరి నదినుంచీ నీటిని డ్రా చేసుకోవాలో..,సరిగ్గా ఆ పాయింట్ ఆంధ్రాలోకి వెళ్ళిపోయింది. ఇంకేముంది..,జలగం వెంకటరావు కష్టమంతా వృధా అయిపోయింది. రిజర్వాయర్లకు-పైపులను పాతిపెట్టడానికి-పంప్‌హౌజ్‌ల నిర్మాణానికీ-ఇతరత్రా సమస్త ఖర్చులకు కలిపి అప్పటికే ప్రభుత్వ ఖజానానుంచి రూ.1064.314 కోట్లు ఖర్చయ్యాయి తప్ప, ప్రాజెక్ట్ పనులు మాత్రం అర్థాంతరంగా నిలిచిపోయాయి. కెసిఆర్ సర్కార్ వచ్చింది. రోజులు గడిచాయి. కాగా కొద్దినెలలుగా ఆనాడు భూమిలో పాతిపెట్టిన ఖరీదైన పైపులను ఈనాడు తవ్వి పట్టుకుపోతున్నారు. ఎవరు పట్టుకుపోతున్నారు-ఎందుకు పట్టుకుపోతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు, ప్రభాతవార్త సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు పెట్టగా ఇరిగేషన్ ఇచ్చిన సమాధానం మాత్రం కొత్త ప్రశ్నలకు తావిచ్చింది.

**పైపుల తవ్వకాలకు అనుమతులున్నాయి :**

కె.వైష్ణవి-కార్యనిర్వాహక ఇంజనీర్, ఇరిగేషన్‌విభాగం-2 అశ్వారావుపేట ప్రధాన స్థానం (మందలపల్లి) వారి పేరుతో ఈ ప్రశ్నలకు సమాధానం అందింది. ఆమె ఏమంటారంటే..,జిఓ ఎంఎస్ నెంబర్: 11 తేది: 18.02.2016 ద్వారా ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని "రీఇంజనీరింగ్" చేసి "సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్" లో విలీనం చేశారని ధృవీకరించారు. అంటే ఇదే తేదీనాడు ఇందిరాసాగర్ అధికారికంగా రద్దయిందన్నమాట. ఐతే వీటికోసం భూమిలో పాతిన పాత పైపులను తవ్వి పట్టుకుపోతున్నది కూడా ఇరిగేషన్ వారేనని ఆమె వెల్లడించారు. మెమో నెంబర్: సిఇ/1/కెటిజిఎం/డిఈఈ-2/ఎఇఇ/ఐఎస్‌ఆర్‌ఎల్‌ఐఎస్/913 తేది: 29.08.2022 ప్రకారం "గద్వాల్ లోని వనపర్తి గట్టు లిఫ్ట్‌ఇరిగేషన్ పనుల" అవసరాలకోసం అశ్వారావుపేట నుంచి మొత్తం 268 పైపులను మాత్రమే తరలించాలని ఆదేశాలున్నాయి. సరే ప్రభుత్వ పరంగా పాలనాపరమైన ఎడ్జస్ట్‌మెంట్లు ఉంటాయి. వాటిని తప్పు పట్టలేము. కానీ ఈ మెమో ద్వారా 268 పైపులకు మాత్రమే అనుమతి ఉండగా..,అంతకుమించి పట్టుకుపోతున్నట్లు కనిపిస్తున్నది. ఎలా అంటే ఈ ఒక్కో పైపు పొడవు 20 అడుగులు. ఈ లెక్కన గుణించి చూస్తే 268 పైపులు భూమిలో అమిరే దూరం 2కిలోమీటర్ల పరిధిలోపే. మరి ఆంధ్రా బోర్డర్ అంటే కొత్తూరు పైదాకా తవ్వేశారు కదా. మరి తిరుమలకుంట రెడ్డిగూడెం నుంచి కొత్తూరు వరకూ 2కిలోమీటర్ల దూరమేనా ? ఖచ్చితంగా కాదు. అంటే ఇంకా అధికంగానే పైపుల తవ్వకాలు జరిగినట్లు దీన్నిబట్టి తెలుస్తుంది. ఇక్కడ ఇంకో పొంతనలేని అంశం ఉన్నది. ఈ పైపుల తవ్వకాల ప్రక్రియ కరోనా విపత్తుకి ముందు నుంచీ సాగుతుండగా.., వీటిని తరలించేందుకు అధికారిక అనుమతి మాత్రం "18.08.2022" తేదీన జారీ కావడం గమనార్హం. దీనికి సంబంధించి మావద్ద పక్కా ఆధారాలున్నాయి. రేపటినుంచీ ఇదే అంశంమీద ఆసక్తికర కథనాలను అందించడం జరుగుతుంది. హైద్రాబాద్‌కి చెందిన ఒకరు ఈ విషయాన్ని కెలుకుతున్న క్రమంలో ఎందుకైనా మంచిదనే ఆలోచనతో కనీసం ఈ మెమో అయినా తీశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడేదో గోల్‌మాల్ జరిగిందని చెప్పడం మాఉద్దేశ ్యం కాదుగానీ..,అనుమానాలు మాత్రం అందరినీ పీడిస్తున్నాయి. వాటిని సమగ్రంగా నివృత్తి చేయాల్సి ందే. ఐతే ఈ పైపుల తవ్వకాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తున్న స్థానిక ఇరిగేషన్ ఎఈఈ కెఎన్‌బి.కృష్ణ మాత్రం 268 పైపులకు మించి పట్టుకుపోలేదని..,అసలు ఇంకా మావద్ద 2000లకు పైగా పైపులున్నాయని, ఇందులో ఎలాంటి లొసుగులకు అవకాశం లేదని, అంతా పారదర్శకంగా సాగుతున్నదని పేర్కొన్నారు.

# ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మొదట ఖమ్మంకు, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఐదుగురు ఫోటో గ్రాఫర్లు ఫోటో షూట్ కోసం కరులో భద్రాచలం సమీపంలోని మోతె ప్రదేశానికి వెళ్తుండగా, కోటిలింగాల సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. నర్స ంపేట ద్వారకానగర్‌కు చెందిన ఓదెల కల్యాణ్ (28), హనుమకొండ కమలాపూర్‌కు చెందిన బైరి రాము (32), నర్స ంపేటకు చెందిన కొమేపల్లి శివకోటి (31),బాషబత్తిని అరవింద్ (21) మృతి చెందగా, నర్స ంపేటకు చెందిన అబ్బునాపురం క్రాంతి (22) తీవ్ర గాయాలు కావడంతో ఆయనను మొదట ఖమ్మంకు, ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. యాష్ లోడ్‌తో వెళ్తున్న లారీ, కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, కారు ముందు సీట్లో కూర్చున్న ఇద్దరికి ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకున్నప్పటికీ ప్రాణాలు దక్కలేదు. విషయం తెలిసిన వెంటనే ఇల్లెందు సీఐ బానోత్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన స్థలంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని స్థానికుల సహాయంతో ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అందులో ఒకరు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందారు. మరొకరిని హైదరాబాద్ తరలించారు. మృతదేహాలు నుజ్జైన కారులో ఇరుక్కోవడంతో బయటకు తీయడం కోసం పోలీసులు చాలా సమయం సేపు శ్రమించాల్సి వచ్చింది. ముందు సీట్లో కూర్చున్న ఇద్దరిని కట్టర్ సహాయంతో కారు శిథిలాలల నుంచి తొలగించి బయటకు తీశారు. ముగ్గురు మృతి చెందడం, మరో ఇద్దరు అపస్మారక స్థితిలోకి చేరిపోవడంతో వారిని పోలీసులు గుర్తించలేక పోయారు. అనంతరం వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా గుర్తించి ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచాం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్స ంపేట, కమలా పూర్, హనుమకొండ నుంచి హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకు న్నారు. ఆస్పత్రి ప్రాంగణం మొత్తం మృతుల కుటుంబ సభ్యుల రోధనలతో కన్నీటి పర్వతమైంది. వారి దీనగాథలను చూసిన ప్రజలు కన్నీరు పెట్టుకు న్నారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సి పల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని వారికుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన వారందరూ 35 ఏళ్ల వయసు లోపు వారే కావడం విశేషం. మృతుల్లో ఒకరికి రెండేళ్ల క్రితం వివాహం జరగగా, మరొకరికి మూడేళ్ల చిన్న పాప ఉంది. ఇల్లెందు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మీ వెంటే..

(మొదటి పేజీ తరువాయి..)



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివవారం కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్న తొలుత మీతోనే చర్చిస్తానని వారికి స్పష్టం చేశారు. అనంతరం వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణిని అభినందించారు. ముస్లిం మహిళలు పొంగులేటికి ఇమామ్ జమ్ కట్టి ఎల్లప్పుడు వమీ వెంటే ఉంటామని తెలిపారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాలు, చర్చిల నిర్మాణ నిమిత్తం విరాళాలను అందజేశారు.

# పొంగులేటి కాంగ్రెస్‌లోకి వెళ్ళరు

(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అసత్య ప్రచారానికి నాంది పలికాడని విమర్శించారు. ప్రజలు ఎవరు కూడా ఇటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలోకి వెళ్లినా ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ తెలిపి వారి సంఘీభావంతోనే నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

# బొగ్గు రవాణాలో రికార్డు స్థాయి సృష్టించిన కొత్తగూడెం ఏరియా

## సింగరేణి జీఎం

సత్తుపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: బొగ్గు రోడ్డు మార్గం ద్వారా మరియు రైలు మార్గం ద్వారా కొత్తగూడెం సింగరేణి ఏరియా ఏర్పడి 45 సంవత్సరాల వ్యవధిలో జనవరి 20న ఒక్క రోజున రవాణా చేసినటువంటి బొగ్గు రికార్డు స్థాయిలో ఏరియాలో నిలిచిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అన్నారు. శనివారం కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లి జేవీఆర్ ఓసీ,కిష్టారం ఓసీ మరియు ఆర్‌సిహెచ్‌పీ పీవీకే 5 గని ఈ ఓసీల నుంచి వెలికి తీసినటువంటి బొగ్గు జనవరి 20వ తేదీన 60901 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగింది. గత నెల డిసెంబర్ 20వ తేదీన రవాణా చేసిన 54 వేల 54902 టన్నుల బొగ్గును అధిక మించి రైలు మరియు రోడ్డు మార్గం రోడ్డు గుండా రవాణా చేసి రికార్డు సృష్టించడం జరిగిందని జీఎం రమేష్ అన్నారు. కొత్తగూడెం సింగరేణి ఏర్పడి 45 సంవత్సరాల కాలంలో పైన తెలిపిన ఒక్క రోజు రవాణా చేసిన బొగ్గు కొత్తగూడెం ఏరియాకు ఆల్ టైమ్ రికార్డు అని జీఎం రమేష్ వివరించారు. బొగ్గును ఈ దిగువ ఓసీల ద్వారా రవాణా చేసిన బొగ్గును వివరించారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ నుంచి రైలు మార్గం ద్వారా 44,145 టన్నులు (11 రాక్స్), రోడ్డు మార్గం ద్వారా 3126 టన్నులు,, కిష్టారం ఓసీ నుంచి రోడ్డు మార్గం ద్వారా 5,639 టన్నుల బొగ్గును మరియు ఆర్‌సీహెచ్‌పీ నుంచి రైలు మార్గం ద్వారా 7,460 టన్నులు (2 రాక్స్), మరియు పీవీకే 5 గని నుంచి రోడ్డు మార్గం ద్వారా 531 టన్నులు బొగ్గు ను రవాణా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆల్ టైమ్ రికార్డును సాధించడంలో భాగస్థులైనటువంటి ఉద్యోగులందరికీ మరియు కార్మిక నాయకులకు రికార్డు సాధనలో ప్రధాన భాగస్వామ్యం వహించిన జేవీఆర్ ఓసీ ఉద్యోగులందరినీ ఈ సందర్భంగా జీఎం రమేష్ ప్రత్యేకంగా అభినందిచారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలంలో కూడా ఇదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మరిన్ని రికార్డులతో నెలకొల్పి కొత్తగూడెం ఏరియా సింగరేణి బొగ్గు ఉత్పత్తి సాధనలో ముందుండి పేరు తీసుకురావాలని ఉద్యోగులను, కార్మికులను ఈసందర్భంగా జీఎం రమేష్ ఆకాక్షించారు.

# కార్మికసంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలి

కోదాడటౌన్ జనవరి 21 ప్రభాతవార్త ఫి బ్రవరి 15 నుండి 18 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు దేశవ్యాప్తంగా 660 మంది ప్రతినిధులు హాజర వుతున్నారన్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తున్నామన్నారు. నిరుద్యోగయువత కు సంవత్సరానికి రెండు కోట్ల




ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోను ఉన్న ఉద్యోగాలు రద్దు చేస్తుందన్నారు. రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీకి వేలాది మంది కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, రాష్ట్ర కమిటి సభ్యులు వెలిది పద్మావతి,కొదమగుండ్ల నగేష్, రైతుసంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియుజిల్లా కమిటి సభ్యులు ఎం.ముత్యాలు, కార్మిక సంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ పి.హుస్సేన్, సిరికొండ శ్రీను,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జానయ్య, వెంకటేశ్వర్లు, షేక్ పటాన్ మహబూబ్‌అలీ, ఎం.లక్ష్మి, బచ్చలకూర రామ్‌చరణ్, దోసపాటి భిక్షం, ఆర్.సూర్యనారాయణ, గోపయ్య, విజయ, మట్టేష్, ధనుంజయ్, హర్యానాయక్, సైదులు, లింగయ్య, వీరయ్య తదితరులు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్ అనే యువకుడు అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బిజెపి నికరేకల్ నియ్యోకవర్గ బిజెపి నాయకులు చేపూరి రవీందర్ వెంకటేశ్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల ఆర్థిఖ సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు కొరివి శంకర్, బూత్ అధ్యక్షుడు అంతటి రవి, యువ నాయకులు ఎరుకొండ వేణు, గట్టిగుండ్ల శివ గంధమల్ల శ్రీను, మేకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో, వీడియో గ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త చౌటుప్పల్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీమిడి మాధవరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండో సారి మండల అధ్యక్షునిగా తోర్పునూరి సాయిలు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సుక్క స్వామి, కోశాధికారిగా వనం ఋషి, ఉపాధ్యక్షులుగా తమ్మకొండ నవీన్‌కుమార్, గంగాపురం కాటం రాజు, సమాయ కార్యదర్శిగా కత్తుల ప్రవీణ్, రాఘవేంద్రలు ఎన్నిక కాగా,



సభ్యు లుగా వరికుప్పల మహేష్, రాజపేట శివకుమార్, కృష్ణ, నవీన్, నరేష్, గౌరవ అధ్యక్షునిగా విశ్వనాథ్ చంద్రశేఖర్, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, ఊడుగు రమేష్, కందగట్ల కృష్ణ, తోర్పునూరి మల్లేశం, కత్తుల రవి, భారత మధులు ఎన్నికయ్యారు. సమావేశంలో జక్కా చలమందారెడ్డి, నందగిరి పరమేష్, కానుగు వెంకటేశం, బాలనర్సింహా, నల్లంకి మహేష్, నాని, రామకృష్ణ తదితరులున్నారు.

# వరి సాగులో కలుపు నివారణ చర్యలు చేపట్టాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 21 ప్రభాతవార్త వ్యవసాయ సాగులో నాట్లు వేసి 20 రోజులు కావస్తున్న తరుణంలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో శనివారం నారాయణ పురంలో వరి పంటలను సందర్శించారు. వరి పంటలకు సోకిన తెగుళ్లు, కలుపు నివారణ తదితర సస్యరక్షన చర్యలను వివరించారు.

# నేరాలు-దారుణాలు

## లోడింగ్ పాయింట్ వద్ద బొగ్గు దుమ్మును నియంత్రించాలని వినతి



సత్తుపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని కిష్టారం గ్రామం, అంబేద్కర్ నగర్ కాలనీకి అతి దగ్గరగా వున్నటువంటి సింగరేణి ట్రైన్ లోడింగ్ పాయింట్ (శైలో బంకర్) బొగ్గు లోడవుతున్న సమయంలో ఆ ప్రాంతమంతా అధికంగా దుమ్ములేస్తుంది.గత వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉండటంతో ఈ విషయమై శనివారం ఆ కాలనీ ప్రజలు జేవీఆర్ ప్రాజెక్టు అధికారి వెంకచారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ట్రైన్‌లోడింగ్‌సమయంలో బొగ్గు దుమారం లేచి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులతో జీవనం కొనసాగిస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయమై పీఓ వెంకటాచారి స్పందిస్తూ తక్షణమే తగు రక్షణ చర్యలు చేపడతామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావి నాగేశ్వరరావు, పానెం ఈశ్వర్, కొండ ప్రభుదాస్,, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి లక్ష్మణ్ కుమార్, వేము సంధీప్ పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మట్టంపల్లి జనవరి 21 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మటపల్లి రావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, కౌలుదారుల రాష్ట్ర నాయకులు దుగ్గి బ్రహ్మం అన్నారు. శనివారంపట్టణంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమకు సన్న యూరియ పొలంలో చల్లాలంటే ఇబ్బందిగా ఉందని,దొడ్డుయూరియా అయితే చల్లడానికి అనువుగా ఉంటుందని అన్నారు. స్థానిక పిఏసిఎస్ కేంద్రం, ఎరువుల దుకాణంలో దొడ్డు యూరియ అందుబాటులో ఉంచాలనాన్నరు. ఈ కార్యక్రమంలో పాశం వీరబాబు, రేపాకుల మురళి, వెంకటనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎరుకుల చిన్నరాముడు పేరున వై.పుల్లయ్య,సంజమ్మ దంపతులు రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## ఏఐఎల్‌యూ జిల్లా మహాసభను విజయవంతం చేయండి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :
ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాల్సిందిగా జిల్లాలోని లాయర్‌లకు ఏఐఎల్‌యూ బాధ్యులు శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ మహాసభలు భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులో గల గిరిజన అభ్యుదయ సంఘ భవనం నందు జరుగునని తెలియజేశారు. కావున న్యాయవాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

## సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయండి

**-దేవరబాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మ**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో చిన్న మేడారంగా పిలువబడుతున్న మారాయిగూడెం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని జాతర కమిటీ శనివారం ఒక ప్రకటనలో భక్తులకు విజ్ఞప్తి చేశారు. మారాయిగూడెం గ్రామంలో 31.01.2023 నుండి 3.02.2023 వరకు శ్రీసమ్మక్క సారలమ్మ చిన్న జాతరను నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ తెలిపింది. దేవర బాలలుగా సోడి శాంతమ్మ, అచ్చమ్మలు వ్యవహరిస్తారని, ఈ చిన్న జాతర సందర్భంగా భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. 31వ తేదీ మండమేలు గుట్టతో జాతర ప్రారంభమవుతుందని ఫిబ్రవరి 01వ తేదీ సారలమ్మ గద్దెలు శుద్ధి చేసి దర్శనం ఉంటుందని, 02వ తేదీ సమ్మక్క గద్దెలు శుద్ధి చేసి దర్శనం కలుగుతుందని, 03వ తేదీ సమ్మక్క సారలమ్మలకు మొక్కుబడులు ఇవ్వబడతాయని వారు తెలిపారు. గిరిజనుల ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మల చిన్న జాతరలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని జాతర కమిటీ విజ్ఞప్తి చేసింది.



# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఔదార్యం

**-క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ**

భద్రాచలం, (ప్రభాతవార్త :
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం, అదనపు జిల్లా టీబీ కంట్రోల్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం క్షయ వ్యాధితో బాధపడుతున్న 75 మంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ చేతులమీదుగా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, జిల్లా అదనపు టీ.బీ కంట్రోల్ అధికారి జీ.శ్రీనివాస్ మాట్లాడుతూ .. క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, 6 నెలలు సక్రమంగా మందులు వాడటం వలన, మంచి పౌష్టికాహారం తీసుకొనుట వలన తొందరగా కోలుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లింటి దేశప్ప, బొల్లి సూరిబాబు, వై.సూర్యనారాయణ, టీ.సిద్దులు, జీ.రాజారెడ్డి, పూర్ణచంద్రరావు, జీ.శంకర్‌రావు, భూపతిరావు, డీ.శ్రీనివాసరాజు, సిద్దారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా క్విజ్ వ్యాసరచన పోటీలు

**-కే.రేగుబల్లి విద్యార్థుల ప్రతిభ**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు భద్రాచలం ఎస్.ఎన్.ఎం జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట పాఠశాల యందు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఏజీహెచ్ఎస్ కే.రేగుబల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. నియోజకవర్గ స్థాయిలో రెండవ బహుమతిని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అయిన జీ.జెస్సిక, జీ.అంకితలు కైవసం చేసుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థినిలను దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంఈవో సమ్మయ్య, హెచ్.ఎం డీ.నాగమణి, ఎమ్మార్వో ప్రభాకర్‌లు ప్రశంసించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థినిలను జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో హాజరు కానున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## ఇది ఒక నందనవనమూ

**-సర్పంచ్ కాటిబోయిన చిన్న వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :
బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల నందనవనాన్ని తలపిస్తుందని స్థానిక సర్పంచ్ కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి నెల 3వ శనివారం పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశం బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నవెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. పాఠశాల స్వచ్ఛ విద్యాలయ పురస్కారం సాధించడంలోను, గుణాత్మకమైన విద్యాసాధనలోను, పాఠశాలను ఒక నందనవనంగా తీర్చిదిద్దిన విషయంలోను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల కృషిని ఆయన అభినందించారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలోని వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంలో హెచ్.ఎం కృషి అభినందనీయమని అన్నారు. పాఠశాలను ఉన్నత స్థాయిలో తీసుకెళ్ళేందుకు గ్రామపంచాయతీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యను, సౌకర్యాలను, విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావు, గ్రామస్తులు కాటిబోయిన శ్రీను, రామారావు, రాము, జోగారావు, వెంకటేశ్వర్లు, బాబురావు, పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఆయా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగుకు అనూహ్య స్పందన

**-బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో కంటి వెలుగు ప్రారంభం**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని స్థానిక సర్పంచ్ కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ .. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని అంధత్వంతో బాధపడుతున్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కంటివెలుగు కార్యక్రమంలో 120 మంది ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి కళ్ళజోడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ డాక్టర్‌లు నిషాన్, శరత్‌బాబు, సిబ్బంది మౌనిక, రమణమ్మ, కోటేశ్వరరావు, నాగమణి, పద్మ, బాబురావు, విజయ, గ్రామపంచాయతీ కార్యదర్శి లిధియా, పలువురు ఆశావర్కర్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రేగాకు వినతిపత్రం సమర్పణ

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గం పరిధిలోని ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, గోదావరి ముంపు బాధితులకు సురక్షిత ప్రాంతంలో శాశ్వత గృహ నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ శనివారం పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు తన క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. 2022 జూలై 17న ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చి గోదావరి ముంపు బాధితులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని రేగా కాంతారావుని కోరారు. ఆదివాసీలకు, దళితులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి హామీని కూడా నెరవేర్చాలని, 160 రోజులుగా బూర్గంపహాడ్ మండలంలోని మణుగూరు - సారపాక అడ్డరోడ్డులో నిరసన దీక్ష చేపడుతున్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం తక్షణమే భూమి కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఆదివాసీలపై ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న దాడులను వెంటనే అరికట్టాలని కూడా కోరారు. శాసనసభ్యులు ఆదివాసీ దళిత ఇతర పేదల ఇళ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా కోరారు. అనంతరం ఎంఎల్ఏ రేగాకాంతారావు సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు భద్రాచలం సబ్ డివిజన్ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు సున్నం భూలక్ష్మి, బండ్ల మునెమ్మ, గజ్జల అలివేలు, ప్రశాంత్, ముత్యాల సత్యనారాయణ, గలిగే నరసమ్మ, ఇర్పా లక్ష్మి, బట్టు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల రోజువారి వేతనం పెంచాలి




***బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :***

బోనకల్ మండల భవన నిర్మాణ కార్మికులకు వేతనం పెంచాలంటూ మండల భవన నిర్మాణ కార్మికులు గత 2రోజులుగా సమ్మె నిర్వహిస్తూ శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగి చేసే కూలీ పని వేతనం సరిపోక నానా నిబ్బందులు పడుతున్నామని, మండల భవన నిర్మాణ కార్మికుల రోజువారి వేతనం పెంచాలంటూ 2రోజులుగా సమ్మెను నిర్వహిస్తూ ర్యాలీగా బయలుదేరి భవన నిర్మాణ కాఇర్మకుల సమస్యలు తీర్చాలని, సీఐటీయు జిందాబాద్, భవన నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల భవన నిర్మాణ కార్మికుల సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ఈ సమస్య మండలంలోని ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడి సమస్య అని ఈ సమ్మెలో మండల భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ కార్మికుల పటాన్ చిన్న సైదా, మల్లెల కృష్ణ, మోర్ల లక్ష్మణ, పటాన్ పెద్దసైదా, మురళి, గద్దల శ్రీను, నునావత్ శ్రీను, బాదావత్ శ్రీను, గడ్డం సత్యం, రాము, పుల్లారావు, నాగుల్‌మీరా, నాగ, షేక్ గౌషా, మహిళా కార్మికులు లక్ష్మీ, రుక్మిణి, పద్మ, పుల్లమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలి

***బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :***

మండలం ఆళ్ళపాడు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పిల్లలకు ప్రతినెల ఇచ్చేటువంటి వ్యాక్సిన్‌ను శనివారం ఆళ్ళపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచన మర్రి తిరుపతిరవు మాట్లాడుతూ.... పిల్లల పట్ల ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు, సలహాలు తెలిపారు. వ్యాక్సిన్‌ను క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని తల్లులకు తెలిపారు. అలాగే ఆళ్ళపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం మార్చి 2వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆళ్ళపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ ఆర్యక్రమాన్ని కంటి సమస్యలు ఉన్న అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, హెచ్‌వి రాజ్యలక్ష్మీ, ఎఎన్‌ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి, అంగన్వాడీ టీచర్ పద్మ, హుస్సేన్, బి గౌరమ్మ, పంచాయితీ కార్యదర్శి పరశురాం తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల కబడ్డీ క్రీడలకు చేయూత

### విజేతలకు 23న బహుమతులు ప్రధానోత్సవం

***ఎర్రుపాలెం, జనవరి 21, ప్రభాతవార్త :***

మండల కేంద్రం ఎర్రుపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం జరిగిన వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు



1984 6 88వ బ్యాచ్ సహకరాంతో పాఠశాలల క్రీడలకు చేయూత దాత గూడూరు కోటిరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులం, కేజీబీ, పాఠశాలలో చదువుతున్న 17సంవత్సరాల బాల బలికల కబడ్డీ టోర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెంలో శనివారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు, జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీడీవో శ్రీనివాసరావు హాజరైయ్యారు. మండల



పరిధిలోని మొత్తం 15పాఠశాలలకు చెందిన బాల బాలికలు టోర్నమెంట్ లో పాల్గొన్నారు. 280మంది క్రీడాకారులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. తొలుత క్రీడాకారులు జెండా ఆవిష్కరణ అనంతరం మార్చి ఫాస్ట్ నిర్వహించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గోపీనాథ్, రాష్ట్రపతి భవనంలో ప్రసంగించినందుకు గ్రామ పెద్దలు సన్మానించారు. విజేతలు బాలురు విభాగంలో



ప్రథమయ బహుమతి జడ్పీహెచ్ఎస్ బీమవరం,ద్వితీయ బహుమతి ప్రైవేట్ భాస్కర మీనవోలు, తృతీయ బహుమతి సెంట్ విన్సెంట్ ఎర్రుపాలెం, బాలకల విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎఱ్ఱుపాలెం, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్నపాలెం, తృతీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశ్శాల



బనిగండ్లపాడు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో ప్రభాకర్, క్రీడల పరిశీలకులు దండెం సత్యనారాయణరెడ్డి, జంగా కోటిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్ని విజయరాజ్, శ్రీహరి, జమలయ్య, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, సీహెచ్ సుధాకర్, పెరుమాళ్ళ శ్రీను, గురునాధరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సాంబశివరెడ్డి, నాగేశ్వరరావు, భీమ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మరిపెడలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

***మరిపెడ, జనవరి 21, ప్రభాతవార్త:***

మున్సిపాలిటీ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాల్టి కేంద్రంలో పార్టీ కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మరిపెడ, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో ఉన్న గిరిజనులకు మెరుగైన వైద్యం కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్తితి ఏర్పడిందన్నారు. మున్సిపాలిటీలో సుమారు 20 వేల జనాభా ఉన్నందున తప్పనిసరిగా వంద పడకల ఆసుపత్రి అవసరం ఉందన్నారు. డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు.




## జాతీయ బాలిక దినోత్సవం



***బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :***

బోనకల్ మండల కేంద్రంలోఇన కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం బాలికలకు వారి హక్కులు, చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏసీడీపీవో వీరభద్రమ్మ మాట్లాడుతూ.... 6వ తరగతి నుండి ఇంటర్ వరకు గల బాలికలకు బాల్యవివాహాలు, సంపూర్ణ సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, చదువు, మానవ అక్రమ రవాణా, మంచి అలవాట్లు అలవర్చుకోవడం వంటి అంశాల గురించి వివరించారు. అదే విధంగా చైల్ట్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 181గూర్చి బాలికలకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ప్రతి నెల మూడో శనివారం స్వరక్ష డేను నిర్వహిస్తున్నామని తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్ బాఊధితులు 100, మహిళా హెల్ప్‌లైన్ 181, మహిళా కమిషన్ వాట్సప్ నెంబర్ 9490555533, 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమలవాహిని, మిషన్ శక్తి కో ఆర్డినేటర్లు పి ప్రమీల, ఎస్డీ సమ్రిన్, ఏసీడీపీవో వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు శిరీష, నాగమణి, ఆశాలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమం

***బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని గ్రామాలలో ఎన్ఆర్ఐ భాగం రాకేస్ చేసే



సేవలకు ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు సన్మాన కార్యక్రమంలో ఆళ్ళపాడు గ్రామ ప్రజలు, గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన పోట్ల పింజర గోపిలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

***బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త :***



బోనకల్ మండల పరిధిలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో సీఎంవో రాజశేఖర్, మండల నోడల్ అధికారి బి చలపతి, చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాలలో సందర్శించారు. సీఎంవో రాజశేఖర్ విద్యార్థుల ప్రగతిని పరిశీలించి అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్బంగా గ్రామ పెద్దలు ఏడునూతల రామకోటేవ్వరరావు దంపతులు తరగతిలో ప్రతిభ కనబపరచిన విద్యారుర్థులకు బహుమతి నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై సుబ్బారావు, పాఠశాల ఎస్ఎంసీ వైస్ చైర్మన్ కవిత, ఎంపీటీసీ రాజ్యలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు ఎం కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు డి అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎన్నికలే ఎజెండా కాదు... కార్మిక సమస్యలు పట్టించుకోవాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త: 2024 ఎన్నికల ఎజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హడావుడి మొదలు పెట్టాయని, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా వారి సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికల కోసం పొత్తుల కోసం పాకులాడటం కాదని కార్మిక సమస్యల పరిష్కారం ధ్యేయంగా పోరాడాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం పిలుపునిచ్చారు. ఏరియాలోని బంగ్లోస్ ఏరియాలో రీజియన్ అధ్యక్షుడు కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా హామీలను నెరవేర్చాలని,



ఎన్నికల్లో గెలవడానికి నెరవేర్చలేని హామీలు ఇవ్వడం సరికాదని, ప్రజలు ఇవి గమనించాలని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, మోత్కూరి మల్లికార్జున్‌రావు, భూక్యా కిషన్, నాగమ్మ, మణెమ్మ, నాగమణి, అనీల్, శంకర్, రాజశేఖర్, రాజేశ్వరి, వెంకటమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండల పరిధిలో ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని రమాకాంత్‌కు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ వినతి పత్రం అందించారు. మండలంలోని రామాంజనేయ కాలనీలో సర్వే నంబర్ 137/3ఎలో ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా, పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధంగా అనుమతి లేని వెంచర్ వేసిన వ్యక్తులపై వారికి సహకరిస్తున్న పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి ఆనందరావు, జగన్‌మోహన్‌రావు, వంగా రవిశంకర్, శరత్, ధనుంజయ్, ఆకుతోట పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## శేషగిరిభవన్‌లో లెనిన్ 99వ వర్ధంతి

కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:



దోపిడి రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు లెనిన్ 99వ జయంతిని శనివారం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు., ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ జయంతిని నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తి తెగింపు నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని, పేద, కార్మిక, కర్షకుల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన నాటి అమరుల ఆశయాల స్ఫూర్తితో కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత పాలకులపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, నయీం ఖురేషి, రమేష్, వంగా వెంకట్, మాటేటి గోపాల్, సోమయ్య, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లను 15 రోజుల్లో పూర్తి చేయాలి: చైర్‌పర్సన్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జనవరి 21 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నుల వసూళ్లను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో కమిషనర్ రఘుతో కలిసి బిల్ కలెక్టర్లతో ఇంటి పన్నుల వసూళ్ల విషయమై సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా ఏర్పాటు చేయబడిన టీంల ద్వారా 15 రోజుల్లో వసూళ్ల చేసేందుకు గాను ప్రణాళికలు తయారు చేసి పట్టణంలో బకాయిలు గల ప్రతీ ఇంటి పన్నును వసూలు చేయాలని మున్సిపల్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. మున్సిపల్ మేనేజర్, టీపీవోలు, మున్సిపల్ ఆర్ఐ, బిల్ కలెక్టర్ల పాల్గొన్నారు.

## కన్నతండ్రి రుణం తీర్చుకుంది

### - తలకొరివి పెట్టిన తనయ

జూలూరుపాడు, జనవరి 21 - ప్రభాతవార్త:



అనారోగ్యంతో కన్నుమూసిన కన్నతండ్రికి తలకొరివి పెట్టి దాహన సంస్కారాలు నిర్వహించి కూతురు తన తండ్రి రుణం తీర్చుకున్న సంఘటన ఇది. మండల పరిధిలోని గుండెపుడి గ్రామానికి చెందిన సిరోజు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఆయనకు భార్య సరోజిని, కుతుళ్లు రమాదేవి, రూప, బేబీ, విజయ నలుగురు సంతానం. గత 30 ఏళ్లకు పైగా ఆయన గుండెపుడి పంచాయతీ గుమస్తాగా పనిచేస్తున్నాడు. గుండెపుడితో పాటు వెంగన్నపాలెం, జూలూరుపాడు, రామచంద్రాపురం పలు గ్రామాల పరిధిలో గుమస్తా వెంకటేశ్వర్లు అని ఆయనను జనం పిలుస్తుంటారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలతో కలిసిమెలిసి ఆయన జీవనం సాగించాడు. ఆయనకు భార్య, నలుగురు ఆడపిల్లలు సంతానం. ఇద్దరు ఆడపిల్లలకు వివాహం జరిపించాడు. ఆయనది నిరుపేద కుటుంబం. ఆర్థిక స్థోమత లేకపోయినా ఆడపిల్లలకు పట్టుదలతో విద్యాబుద్ధులు నేర్పించాడు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య, పిల్లలు బోరున విలపించారు. కన్న తండ్రి మృతదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు మగపిల్లలు లేకపోవడంతో పెద్ద కూతురు రమాదేవి పుట్టెడు దు:ఖంతో తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించి కన్నతండ్రి రుణం తీర్చుకుంది. వెంకటేశ్వర్లు మృతదేహానికి పలువురు ప్రముఖులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.

## రైతుల అభివృద్ధిపై అవగాహన

కేతేపల్లి,21,జనవరి,(ప్రభాతవార్త:



రైతులంతా సంఘంగా ఏర్పడి , ప్రభుత్వ సబ్సీడీలను వినియోగించుకుంటూ ఆర్థికాభివృద్ధిని సాధించాలని గ్రామ సర్పంచ్ బుడుగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతువేదికనందు సర్పంచ్ అధ్యక్షతన సంఘం ఏర్పాటు, ప్రమోషన్ గురించి రైతులకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రైతులందరూ ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సీడీలను వినియోగించుకుంటూ పంటల ఉత్పత్తులను దూర ప్రాంతాలకు అమ్మడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చుని అన్నారు. ఫౌండేషన్ ఫౌండర్, డైరెక్టర్ పంకజ్‌మాల్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు సంఘంగా ఏర్పడగటం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం. ఉమేష్, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు జి.వెంకటయ్య, చిముట వెంకన్నయాదవ్, అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ స్టాఫ్ శివప్రసాద్, జయంత్ కుమార్, సుమ్మ, రైతులు పాల్గొన్నారు.

## భక్తిప్రపత్తులతో మాఘ అమావాస్య పూజలు

పరకాల, జనవరి 21, ప్రభాతవార్త



పరమపవిత్రమైన మాఘ అమావాస్య పూజలు శనివారం డివిజన్ వ్యాప్తంగా భక్తిప్రత్తులతో సాగాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. జాతక రీత్యా గ్రహ దోషాలు ఉన్నవారు శివుడికి పంచామృతాభిషేకాలు, శనీశ్వరుడికి తైలాభిషేకాలు, ఆంజనేయ స్వామికి సింధూర సమర్పణ పూజలు నిర్వహించారు. మాఘమాసం చివరి రోజైన అమావాస్య రోజు నదిస్నానం ఆచరించడం అత్యంత శ్రేష్ఠమని పండితులు పేర్కొనడంతో భక్తులు పొరుగున ఉన్న కాళేశ్వరం గోదావరి నది స్నానం ఆచరించి పునీతులయ్యారు. పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలు, ఆంజనేయస్వామి, నవగ్రహ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

## రాష్ట్రంలో కషాయం జెండా ఎగురవేయాలి

### ఈటల పర్యటన విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల, జనవరి 21, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కషాయం జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి భిక్షపతి, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 23న పరకాల నియోజకవర్గంలో హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ముందుకు వెల్లుతున్నామని, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణ త్యాగాలు చేశారని అలాంటి వారి సేవలను బిజెపి ఎన్నటికీ మర్చిపోదని తెలిపారు. తెలంగాణలో 2023లో అధికారమే పరమావధిగా బీజేపీ లక్ష్యాలను నిర్దేశించుకుంటుందని, కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు నడికూడ మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనాల ర్యాలీగా బయలుదేరి రామకృష్ణాపురం, కంఠత్మకూర్, సర్వాపురం, కౌకొండ, మల్లక్కపేట గ్రామాలలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ పరకాల పట్టణంలో జెండా ఆవిష్కరణతో పాటు నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఈటల రాజేందర్ సమక్షంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు చేరుతున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టి రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ పరకాల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈటల రాజేందర్ పర్యాటనను నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కాచం గురు ప్రసాద్, ఆర్‌పి జయంతిలాల్, ఎర్రం రామన్న, మేకల రాజీవరు, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్, గాజుల నరంజన్, కుక్కల విజయ్, పురుషోత్తం, రంజిత్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు వేజ్‌బోర్డు తెచ్చే విషయంలో జాతీయ సంఘాలు విఫలం

**- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి**

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

ఉద్యోగులకు వేజ్‌బోర్డు తెచ్చే విషయంలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయని, పసలేని విమర్శలు చేస్తూ ఉద్యోగుల ముందు కుప్పిగంతులు వేస్తున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా గౌతంఖని ఓపెన్‌కాస్ట్, పీవీకే 5 షాఫ్ట్‌లో పిట్ కార్యదర్శులు చెరిపల్లి నాగరాజు, చిలక రాజయ్య అధ్యక్షతన ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని



మాట్లాడారు. జాతీయ సంఘాలు ఆత్మవిమర్శన చేసుకోవాలని, ఉద్యోగులకు ఏమీ సాధించి పెట్టారో తెలపాలని, గతంలో మీ పెద్ద నాయకులు సాధించినవి మీరు పోగొట్టి ఉద్యోగులకు అన్యాయం చేసిందే కాకుండా టీబీజీకేఎస్ సాధించిన ఎన్నో హక్కులను జాతీయ సంఘాలు సహించలేక కడుపు మంటతో ఉద్యోగులకు అన్యాయం చేస్తూ 18 నెలల్లో మీటింగ్‌ల మీద మీటింగ్‌లు పెట్టి కాలయాపన చేస్తూ ఉద్యోగులను మభ్యపెడుతూ 50 శాతం సాధిస్తామని చెప్పి 19 శాతానికి జాతీయ సంఘాలు చతికిల పడ్డాయన్నారు. ఈ సమావేశంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, మురాద్, విప్లవరెడ్డి, లింగాల జోసెఫ్, గోపు కుమార్, భీముడు, నిమ్మల రాజేశ్వరరావు, జల్లి కిరణ్, శనగరపు శంకర్, సకినాల సమ్మయ్య, బుడిగ రాజేశ్వరరావు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.




## రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలకు శ్రీకారం చుట్టిన పోలీసులు

*పాల్వంచ క్రైం, జనవరి 21 - ప్రభాతవార్త:*



జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో పాల్వంచ సీఐ నాగరాజు నేతృత్వంలో రూరల్ పోలీసులు శనివారం పాల్వంచ మండల పరిధిలో మూడు బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించారు. మొదటిది కేశవాపురం గ్రామం పరిధిలో, రెండవది జగన్నాథపురం గ్రామ పరిధిలో, మూడవది నాగారం కాలనీ గ్రామ పరిధిలో గుర్తించారు. ఈ ప్రాంతాల్లో నేషనల్ హైవే అథారిటీస్ సహకారంతో బారికేడ్లు, ఇసుక డ్రమ్ములు, రిబ్బన్ ట్రిప్స్, సైన్ బోర్డులను ఏర్పాటు చేశారన్నారు.

## జడ్జిని సన్మానించిన వార్డు కౌన్సిలర్

*కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 9వ వార్డులో ఉన్న సాధన గ్రౌండ్స్‌లో శనివారం జిల్లా బార్ అసోసియేసన్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా జడ్జి పాల్గొని తిలకించారు. దీంతో కౌన్సిలర్ మోరె రూప జడ్జికి శాలువ కప్పి సత్కరించారు. మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ లక్కినేని సత్యనారాయణ, మునిగడప వెంకటేశ్వర్లు, గ్రంథాలయ డైరెక్టర్ మోరె భాస్కర్‌రావులు ఉన్నారు.

## బీఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం

*చంద్రుగొండ, జనవరి 21 - ప్రభాతవార్త:*

భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ ఆధ్వర్యంలో చంద్రుగొండలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేరశారు. ఈ సమావేశానికి 30 మండలాలు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళులన కట్టించే ప్రభుత్వం జాప్యం చేస్తుందని, 2005 కంటే ముందు



నుంచి పోడు సాగు చేస్తున్న వారికి పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నాగమణి, గరిడేపల్లి రవి, పలగాని శ్రీనివాసరావు, వర్స వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి




*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

యువత హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని, లైంగిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శ్రాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలోని పాత కొత్తగూడెంలోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో జరిగిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ సోకిన వారిని దూరం పెట్టవద్దని, వారిని ఆదరించాలని అన్నారు. డీడబ్ల్యూవో లెనీనా, డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సత్యకుమార్, టీబీ కంట్రోల్ కో ఆర్డినేటర్ సోమయ్య, ఆకులపల్లి మధు, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## గిరిజనులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:*



మండలంలోని తోకబందాల పంచాయతీ పరిధిలోని గంద్రబంధం అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా హ్యాపీ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యులు శనివారం దోమతెరలు, బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారు దోమల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలుసుకొని దాతల సహాయంతో ఆ గ్రామ ప్రజలకు దోమ తెరలు, దుస్తులు, బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో దాత అజిత్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు వినయ్, లెంటిల్, సుధీర్, నవీన్, సుదీప్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం కోరారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానంగా మ్యాన్ రైడింగ్‌ను కార్మికులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకురావాలని కోరారు. దీనికి స్పందించిన మేనేజర్ మ్యాన్‌రైడింగ్‌ను ఏర్పాటు చేయడానికి కార్మికులు సహకరించాలని, దీనికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ అనీల్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సక్రు, మోహన్, సవీర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రాంమోహన్‌లు పాల్గొన్నారు.



## బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరం కొనసాగిస్తున్న ఏరియా

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

బొగ్గు రవాణాలో సింగరేణి కొత్తగూడెం ఏరియా రికార్డుల పరంపరం కొనసాగిస్తుందని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఈ నెల 20వ తేదీన ఏరియా చరిత్రలో అత్యధికంగా రైలు మార్గం ద్వారా 13 రేకుల బొగ్గు రవాణా చేయడం, ఏరియా నుంచి అత్యధికంగా 60,901 టన్నుల బొగ్గును రవాణా కూడా చేయడం జరిగింది. గత నెల 20వ తేదీన సాధించిన 54,902 టన్నుల బొగ్గు రవాణాను అధిగమించి ఈ రికార్డును నెలకొల్పడం



జరిగింది. ఇది ఇప్పటి వరకు ఏరియాకు ఆల్‌టైం రికార్డుగా చెప్పుకోవచ్చని అన్నారు. ఇందుకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులు, కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన ఎడవల్లికృష్ణ

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేయాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హైదరాబాద్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. వచ్చేనెల 6న భద్రాచలంలో ఈ యాత్ర ప్రారంభిస్తున్నామని, యాత్ర ప్రారంభం నుంచి తనతో పాటు భారీ జనసమీకరణతో యాత్రలో పాల్గొనాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్‌లు పాల్గొన్నారు.



## ఈడీసీపీఎస్, సీపీఆర్ఎంఎస్‌లపై సర్వసభ్య సమావేశం



*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు సంబంధించిన ఈడీసీపీఎస్ ట్రస్టు, సీపీఆర్ఎంఎస్ ఈ ట్రస్టు సర్వసభ్య సమావేశం చైర్మన్, డైరెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ట్రస్టీలు డైరెక్టర్ బలరాం, సత్యనారాయణరావులు పాల్గొని మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం 2021-22 సంబంధించిన ఆర్థిక లావాదేవీల సంబంధించిన ఆడిట్ రిపోర్టును ప్రవేశపెట్టి ఆమోదించారు. అధికారుల, ఉద్యోగుల పెన్షన్, కాంట్రిబ్యూటరీ పోస్టు రిటైర్‌మెంట్ మెడికేర్ స్కీం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీఉ రమేష్, బసవయ్య, జీఎంలు ఆనందరావు, కుమార్‌రెడ్డి, సుబ్బారావులు పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా



తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు

**-పోటీలను పరిశీలించిన తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్**

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల అనుసరించి జాతీయ వాటర్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. క్విజ్ పోటీలో ఐ.పల్లవి, జి.రాజారమణి ప్రథమ స్థానం, టి.వెంకటసాయికృష్ణ, కే.అనురాధ ద్వితీయ స్థానం సాధించారు. వ్యాసరచన పోటీలో ఎస్‌కే.గౌస్ ప్రథమ స్థానం, ఆర్.మనోజ్‌కుమార్ ద్వితీయ స్థానం, ఆర్.సాయికృష్ణ తృతీయ



స్థానం సాధించారు. వక్తృత్వ పోటీల్లో సాహితీ ప్రథమ స్థానం, కే.యమున ద్వితీయ స్థానం సాధించారు. భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాసయాదవ్ ఈ పోటీల నిర్వహణను పరిశీలించారు. కాగా భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు ఎండి.కుర్షిద్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు వరరాజు, పవన్‌కుమార్, లతీఫ్, శ్రీనివాస్, లైబ్రెరియన్ పోచాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పం

**ఈ నెల 29న అశ్వాపురం మండలంలో మారేళ్లపాడు వద్ద భూమి పూజ**

**-మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:*

ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు పంప్ హౌజ్ నుండి మారేళ్లపాడు వరకు సుమారు రూ.25 కోట్ల వ్యయంతో జరిగే నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. అశ్వాపురం మండలంలో మొత్తం 16వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు ఈ నిర్మాణ పనులు చేపట్టబోతున్నామన్నారు. అపర భగీరధుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: జడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్

*కొత్తగూడెం లీగల్, జనవరి 21 - ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని, జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల క్రికెట్ పోటీలను రామవరం సాధన గ్రౌండ్స్‌లో నిర్వహించారు. టాస్ వేసి ఆయన పోటీలను ప్రారంభించారు. తొలి బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, ప్రిన్సిపల్ సివిల్



జడ్జి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, సాదిక్‌పాషా, శ్రీధర్, గాదె సునంద, ఆర్తీ మక్కడ్, పోసాని రాధాకృష్ణమూర్తి, సీనియర్ న్యాయవాదులు జలసూత్రం శివరాంప్రసాద్, రమేష్‌కుమార్ మక్కడ్, లక్కినేని సత్యనారాయణ, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అనిత, శైలజ, రామిశెట్టి రమేష్, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఏర్పాటు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




మండలంలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పాల్వంచ సీఐ నాగరాజు, బూర్గంపహాడ్ ఎస్సై సంతోష్, పినపాక, అంజనాపురం, మొరంపల్లి బంజర్, లక్ష్మీపురం, ముసలమడుగు, సారపాక గ్రామాలలో శనివారం బారికెట్లను ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు స్థానిక ఇండస్ట్రియల్ సహకారంతో బార్కెట్లను ఏర్పాటు చేశామని వాహనాల వేగ నియంత్రణకు దోహదపడుతుందని సీఐ తెలిపారు. అతివేగం ప్రమాదకరమని డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించరాదని, తాగిడ్రైవింగ్ చేయరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను విధిగా ధరించాలని పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటవీఅధికారులు క్రీడల్లోనూ రాణించాలి

**- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్**

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*



అటవీ అధికారులు విధినిర్వహణతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భద్రాద్రి జోన్ అధికారి భీమా ఐఎఫ్ఎస్ అన్నారు. 26వ జోనల్ స్థాయి అటవీశాఖ క్రీడా సాంస్కృతికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ క్రీడలు జరుగుతాయన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ... అటవీ అధికారులు శారీరక పఠుత్వం, క్రమశిక్షణతో పాటు క్రీడల్లోను రాణించాలని ఆకాంక్షించారు. అటవీ అధికారుల మానసిక ఉల్లాసానికి ఈ



క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్రీడలను ఇటీవల మరణించిన రేంజర్ చలమల శ్రీనివాసరావు సంస్మరణార్థం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అటవీ అధికారులు నిర్వహించిన కవాతు అందరినీ అలరించింది. గిరిజన కొమ్మునృత్యాలు విశేషంగా ఆకట్టుకుఆన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్, మహబూబాబాద్ అటవీ అధికారి రవికిరణ్, ఖమ్మం డీఎఫ్‌వో సిద్దార్ద్ విక్రం సింగ్, వరంగల్ డీఎఫ్‌వో అర్పన, ఎఫ్‌డీవోలు అప్పయ్య, దామోదర్‌రెడ్డి, తిరుమలరావు, మక్సూర్, బాబు, చంద్రశేఖర్, కృష్ణమాచారీ, నాగభూషణం, ప్రకాష్‌లు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన : మేయర్



**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ పెద్దమ్మతల్లి గుడి బండ వద్ద సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మన ఖమ్మం మహానగరాలకు ధీటుగా అభివృద్ధి చెందుతుందని, దానికి మన ముఖ్యమంత్రివర్యులు సీఎం కేసీఆర్‌కి మన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అయిన తర్వాత ఖమ్మంలో మొట్టమొదటిసారి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి, ఖమ్మం నగరంతో పాటు జిల్లాకు వరాల జల్లులు కురిపించినందుకు ముఖ్యమంత్రి సీఎం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు మీద వంతెన ఎప్పుడో నిజాం కాలంలో కట్టిందని 100సంవత్సరాల క్రితం నిర్మించబడిందని నగరం పెరిగిన జనాభా దృశ్య విస్తరణతో పాటు అధి చాలట్లేదు. అలాగే వంతెన కూడా చాలా వీక్‌గా ఉందని ఇంజనీర్లు కూడా చెప్పారు. మన మంత్రి పువ్వాడఅజయ్‌కుమార్ కృషితో ఖమ్మం కార్పొరేషణ్ రూ. 50కోటు, మున్నేరు వంతెనకి రూ. 180కోట్లు మంజూరు ఇచ్చారు. అందుకు ఖమ్మం నగర ప్రజలందరూ కూడా రుణపడి ఉంటామని వారికి ఖమ్మం నగర ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# జెఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

## సీటి కో ఆర్డినేటర్

## ఆర్ పార్వతీరెడ్డి



**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 21, ప్రభాతవార్త :**
జాతీయస్థాయిలో ఎన్‌టీఏ వారు నిర్వహించే జెఈఈ మెయిన్స్ బి ఆర్క్ మొదటి విడత 2023 పరీక్షలకు ఖమ్మం జిల్లాలో (3) పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరిగిందని సీటీకో ఆర్డినేటర్ ఆర్ పార్వతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాలుగా ఖమ్మం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కాలేజి తణికెళ్ళ ఎస్‌బిఐటీ పాకబండ బజార్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 28న బిఆర్క్ పరీక్ష 24,25వ తేదీలలో జెఈఈ మెయిన్స్ పరీక్షలు మొదటి షిఫ్ట్ ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు 2వ షిఫ్ట్ మధ్యాహ్నం 3గంటల నుండి 6గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని కోరారు. ఉదయం 8.30గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2:30గంటలకు పరీక్ష కేంద్రం యొక్క గేట్లు మూసివేస్తారని సూచించారు. టీసీఎస్ వారు నిర్వహించే ఈ పరీక్షలో ఆధునిక టెక్నాలజిని ఉపయోగించి పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ఆదార్ కార్డు బొటనవ్రేలి ముద్ర అనుసంధానం చేయబడి ఉంటుందని, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత మాత్రమే విద్యార్ధి పరీక్ష రాసేస్థానం నిర్దేశించబడుతుంది. కాబట్టి అభ్యర్ధి కాకుండా వేరే వారు పరీక్ష రాసే అవకాశం ఎంతమాత్రం ఉండదన్నారు. జిల్లాలో 3కేంద్రాలలో విద్యార్ధినీ విద్యార్థులు మెయిన్స్ పరీక్ష రాయనుండగా పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలినవి 2పాస్‌పోర్ట్ ఫోటోలు, ట్రాన్స్పరెంట్ పెన్, అడ్మిట్ కార్డు, ఆధార్/పాస్ట్‌పోర్టు/రేషన్ కార్డు గానీ ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన వాటిల్లో ఏదైనా ఒకదానికి తీసుకురవాల్సి ఉంటుంది. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి పరీక్ష రాయడం మంచిందన్నారు. పరీక్షకు ముందు పరీక్షా కేంద్రాలను శానిటైజేషన్ జరిగించడం, జీవోబి నిబందనలు పాటించడం జరుగుతుందన్నారు. పరీక్ష అనంతరం ప్రతీ విద్యార్ధి పరీక్ష కేంద్రంలో ఇచ్చిన లుక్‌అటు డ్రాబ్బాక్సో వేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను ఒకసారి కాకుండా ముందుగానే వారికి ఇచ్చిన అడ్మిట్కార్డ్ ఇచ్చిన సమయం పాటించవల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సిటి కో ఆర్డినేటర్ ఆర్ పార్వతీరెడ్డి, జెఇఇ, మెయిన్స్ పరీక్ష రాసే విద్యార్ధినీ విద్యార్థులకు శుభకాంఓలు తెలిపారు.

# మణుగూరులో ఫ్రీడం రన్

## -అత్యంత ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్న యువకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**
పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్టు సౌజన్యంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ స్థాయి కేసీఆర్ కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మణుగూరు మండల కేంద్రంలో ఫ్రీడం రన్ నిర్వహించారు. ప్రభుత్వ విప్ రేగా, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు 5కే, 3కే రన్ జెండా ఊపి ప్రారంభించారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ అంబేద్కర్ పార్కు నుండి 5కే రన్, పీవీ కాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్ టెంపుల్ నుండి 3కే రన్ ప్రారంభించగా యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్నారు.



# సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ న్యూ ఇయర్ క్యాలెండర్ శనివారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం లలిత్‌కుమార్, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మాలోతు రాముడు, సతీష్‌కుమార్, బుద్ద వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, తుకారాం, రాందాసు, డి.శంకర్, కృష్ణయ్య, శ్రీహరినాయక్, దశరథ్, కృష్ణ, హరిలాల్, సురేష్, నరేష్, సత్యనారాయణ, తిరుపతి, వీరన్న, శ్రావని తదితరులు పాల్గొన్నారు.




# ఇకపై కొత్త కలెక్టరేట్‌లోనే గ్రీవెన్స్‌డే

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 21, ప్రభాతవార్త :**
ప్రతి సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే గ్రీవెన్స్‌డే ను రేపటి సోమవారం నుండి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, వివి పాలెంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుదారులు గమనించి గ్రీవెన్స్‌డేలో ధరఖాస్తుల సమర్పణకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముధాయం, వివి పాలెంకు రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

## -ఈ నెల 29న మణుగూరులో జాబ్ మేళ

## -ప్లేస్‌మెంట్, ట్రైనింగ్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించడమే లక్ష్యమని, ఈనెల 29న మణుగూరులో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు అండ్ కలర్స్‌స్కై టెక్నాలజీ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ నిర్వహకులతో కలిసి ఆవిష్కరించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేటకు చెందిన పి.నర్సమ్మకు రూ.28వేలు, ఆదర్శనగర్‌కు చెందిన బి.శ్రీనుబాబుకు రూ.15వేలు విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**
మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ కె.నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ఎన్‌వీడీ, ఎన్నికల వీసీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్, ఈఎస్, ఆధార్ అనుసంధానం, ఎన్‌వీడీ సంసిద్ధత తదితర అంశాలపై అన్ని బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తహసీల్దార్ తెలిపారు.




# నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలి

-ప్రభుత్వ విప్ రేగాకు వినతి

పత్రం అందజేసిన

ఇండ్ల స్థలాల పోరాట కమిటీ


**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



పినపాక నియోజకవర్గంలోని ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని, గోదావరి ముంపు బాధితులకు సురక్షిత ప్రాంతాల్లో శాశ్వత గృహనిర్మాణాలు చేపట్టాలని కోరుతూ శనివారం ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని ఆదిలక్ష్మి, సున్నం భూలక్ష్మి, మణెమ్మ, అలివేలు, ప్రశాంత్, సత్యనారాయణ, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు గులాబి శ్రేణులు అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడాలని సూచించారు. మనుగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, వాజేడు, వెంకటాపురం, దుమ్ముగూడెం, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, గంప రాంబాబు, అన్యం సత్యనారాయణమూర్తి, అరికెళ్ల తిరుపతిరావు, కె.కృష్ణమూర్తి, రాంబాబు, శ్రీరపు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును పకడ్బందీగా అమలు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు

**ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త**

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో పకడ్బందీగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శఖ కమిషనర్ శ్వేత, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శికి జనవరి 19, 20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2రోజుల్లో 3,82,616 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 99,968 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేశామని అధికారులు వివరించారు. కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అదికారులను సీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.... ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని, ఆదివారాలు క్యాంపులు ఉండవని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9,15లోపు కంటి వెలుగు క్యాంపులు సమాచారం అప్‌డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపుల్లో పర్యటించాలని, జిల్లా కలెక్టర్లు సదరు బృందాలు ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు



శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహించిన 2రోజులు క్యాంపులో 11జిల్లాల్లో పరిధిలో 53శాతం పైగా కళ్ళద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సీఎస్ తెలిపారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలన్నారు. జిల్లాలో రాబోయే 15రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజు ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాల ద్వారా ప్రతి రోజు ఫీడ్ బ్యాక్ తీసుకుని చిన్న చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్‌ను కలెక్టర్లు ప్రతిరోజు పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారీగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలో 55బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 13,673 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి 4270 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందించామని అన్నారు. సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు అక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా॥ మాలతి, జడ్పీ సీఈవో వివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయింది

-కంపెనీ బీఐఎఫ్ఆర్‌కి వెళ్లే ప్రమాదం ఉంది

-మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**



సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయిందని, సింగరేణి సంస్థకు సుమారు రూ.25 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలు రావాల్సి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నా రు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ–2, మణుగూరు ఓసీ, కేసీహెచ్‌పీలో నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లా డారు. సింగరేణి కార్మికుల జీత భత్యాల ఖర్చుల కోసం వేల కోట్ల రూపా యలు బ్యాంకుల నుండి కంపెనీ రుణాలు తీసుకుంటున్నారు. ఇదిలానే జరిగితే కంపెనీ బీఐఎఫ్ఆర్‌కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ రంగం సంస్థలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రం దేశంలోని బొగ్గు బ్లాకులను హోల్ సేల్‌గా అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రిటైల్‌గా కాంట్రాక్టీకరణ చేస్తుందన్నారు. గోదావరి వరదలకు రూ.1000 కోట్లు, మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల చొప్పున సింగరేణి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తరలించుకుపోతోందని దీనిని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన, చెప్పిన అన్ని రకాల హామీలు అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి గడువు ముగిసిందని, ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేస్తుందని బాధ్యతగల కార్మిక సంఘం హైకోర్టులో కేసు వేస్తే మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహిం చాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇది కార్మికుల విజయమే అని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. జాతీయ సంఘాల కృషి, కార్మికుల ఐక్యత వలన 11వ వేజ్‌బోర్డు సాధ్యమైందన్నారు. మిర్యాల రంగయ్య, దమ్మాలపాటి శేషయ్య, వై.రాంగోపాల్, రాంనర్సయ్య, సుబాని, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, డి.మల్లేష్, జి.శ్రీనివాస్, జి.సుధాకర్, కె.శ్రీనివాస్, పాపారావు, నరహరి, సీహెచ్ సుధాకర్, కె.కృష్ణమూర్తి, హుమాయిన్, పాష, షకీల్ పాల్గొన్నారు.

## లబ్దిదారుడికి చేరిన ట్రాక్టర్ ట్రక్కు

(మొదటి పేజీ తరువాయి..)

కింద ఇచ్చిన ట్రాక్టర్‌తో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని యోచించిన ఆ కుటుంబానికి నిరాశే ఎదురైంది. అధికార పార్టీ నాయకులే దౌర్జన్యంగా వచ్చి ట్రాక్టర్ ట్రక్కు ఎత్తుకెళ్లిన ఘటన జరిగి ఆరు నెలలు గడిచినా ఎవరికి చెప్పాలో, ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్న వారి ముఖాల్లో శనివారం ఆనందపు వెలుగులు నిండాయి. వార్తా దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'రూ.2 లక్షలు కమీషన్ ఇవ్వు...' అనే కథనానికి అధికారులు కూడా స్పందించారు. నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చిన వార్తా కథనంతో ట్రక్కును ఎత్తుకెళ్లిన వారు తిరిగి వారికి అందజేసే పరిస్థితి నెలకొంది. ఈ కథనం ప్రచురితం కావడంతో పోలీసులు, అధికారులు సదరు బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధపడినట్లు కూడా తెలుస్తుంది. జలగల్లా తమను వేదిస్తున్న నాయకులపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని అమాయక దళితబంధు లబ్దిదారు కుటుంబానికి ఆసరాగా వార్తా పత్రిక నిలవడంతో లక్ష్మీదేవిపల్లి మండలంలోని తెలగరామవరం గ్రామంలో ప్రజలు వార్తా పత్రికను ప్రత్యేకంగా ప్రశంసించారు. శనివారం సదరు బాధితుల ఇంటికి వెళ్లిన వార్తా ప్రతిక ప్రతినిధిని వారు ఆప్యాయంగా పలకరించారు. మీ వల్లనే మాకు ట్రక్కు వచ్చింది సార్... అంటూ ఆనందభాష్పాలు కార్చారు. గ్రామస్తులంతా అక్కడికి వచ్చి వార్తా పత్రిక ధైర్యాన్ని అభినందించారు. ప్రజల పక్షాన నిలిచి నిజాన్ని బయటపెట్టినందుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇలాంటి సంఘటనే మరొకటి జరిగినట్లు తెలుస్తోంది. సదరు లబ్దిదారుడు మొన్న జరిగిన సంఘటనలో ప్రధాన సూత్రధారుడైన మధ్యవర్తికి కమిషన్ ఇచ్చేందుకు కొత్తగూడెం పట్టణానికి చెందిన ఓ కౌన్సిలర్‌కు దళితబంధు ట్రాక్టర్‌ను విక్రయించినట్లు వార్తలు వినవస్తున్నాయి.

**– బాధితులతో మాట్లాడిన జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క**

వార్తా పత్రికలో వచ్చిన కథనానికి చూసిన లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క తెలగరామవరం ప్రాంతానికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. వారిని పరామర్శించారు. ట్రాక్టర్ ట్రక్కును ఎత్తుకెళ్లిన వారితో ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లో మండలంలో ట్రాక్టర్ ట్రక్కు తిరిగి ఇచ్చేంత వరకు అక్కడే ఉన్నారు. బాధితులకు అండగా నిలిచారు. వార్తా కథనంతో వారికి మరలా ట్రక్కు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**– అధికారుల పర్యవేక్షణ లోపమే...**

జిల్లాలో ఇలాంటి సంఘటనలు పదుల సంఖ్యలో జరుగుతున్నా అధికారులు మాత్రం పర్యవేక్షించడం లేదని తాజా సంఘటనలు అవగతం చేస్తున్నాయి. మండల అధికారులు ఖచ్చితంగా పర్యవేక్షణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు అందించాల్సి ఉంటుంది. అయితే సదరు అధికారులు లబ్దిదారుల వద్ద నుంచి ఎంతో కొంత డబ్బులు తీసుకొని తూతూ మంత్రంగా విచారణ జరిపి లబ్దిదారుల వద్దనే ట్రాక్టర్లు ఉన్నాయి, వాటి ద్వారా లబ్దిపొందుతున్నారని తప్పుడు నివేదికలు రాసి అందజేస్తున్నట్లు తెలుస్తోంది. దళితబంధు ట్రాక్టర్లు లబ్దిదారుల వద్ద ఉన్నాయా లేదా అని పూర్తి విచారణ జరిపి ట్రాక్టర్లు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కావని పలువురు చెప్పున్నారు. అదే విధంగా పాల్వంచకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి దళితబంధు కింద ట్రాక్టర్ మంజూరైంది. దానిని రూ.7 లక్షలకు విక్రయించేందుకు సదరు ఉద్యోగి బేరం పెట్టినట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అసలైన అర్హులకు దళితబంధు పథకం వర్తించేలా చూడాలని చెప్పినా రాజకీయ పలుకుబడి, అధికారుల అండదండలతో, భారీ ముడుపులతో ఉద్యోగులకు కూడా ట్రాక్టర్లు అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## గోపా క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త :**

గోపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్నగౌడ్, గౌడ సంఘ నాయకులు పోతగాని కృష్ణారావు, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్, ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి దుర్గాప్రసాద్ గౌడు, బోలగాని శ్రీనివాస్‌గౌడ్, అనంత కోటేశ్వరరావు గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, కంటే చెన్నారావు గౌడ్, కప్పల మధు గౌడ్, రాంబాబు గౌడ్, మద్దెల లక్ష్మణ్‌గౌడ్, బంధం కొండలరావు గౌడ్, గుడిద కిషోర్ గౌడ్, తోడేటి సమ్మయ్య గౌడ్, చిలివేరు బాబు గౌడ్ పాల్గొన్నారు.

# పట్టణ ప్రధాన రహదారికి పునఃనిర్మాణానికి మోక్షం

-జగదాంబ సెంటర్ నుంచి డీఎస్పీ ఆఫీస్ వరకు నూతన రహదారి
-రూ.4కోట్లతో నూతన రహదారికి ఎమ్మెల్యే శంకుస్థాపన
-ఇల్లెందు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం సంతోషం: ఎమ్మెల్యే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సుదర్ఘ చరిత్రగల ఇల్లెందు పట్టణం అభివృద్ధిలో మాత్రం వెనకబడి ఉండటం తెలంగాణ సర్కారు వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుండటం అది తన హయాంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్ నుంచి డీఎస్పీ ఆఫీస్ వరకుగల ప్రధాన రహదారి నూతన నిర్మాణంనకు రూ.4కోట్ల నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇల్లెందు పట్టన ప్రధాన రహదారిని నిర్మించి 18ఏళ్ల కావస్తుందని నాటి నుంచి నేటి వరకు ప్రజలు ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారి గుంతలమయంగా ఉండటంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి పలుమార్లు సమస్యను తీసెకెళ్లామని ఎట్టకేలకు ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం స్పందించి ప్రధాన రహదారి నిర్మాణానికి మోక్షం కల్పించిందన్నారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.4కోట్ల నిధులు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఇల్లెందు పురోభివృద్ధిలో తన భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా





ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను సైతం వైద్యవిధాన పరిషత్ కిందకు తీసుకొచ్చి నేడు 7గురు వైద్యులు సకల సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు హరీశ్‌రావు సహకారంతో ఇల్లెందు 30 పడకల వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చి ఇల్లెందు ఏజెన్సీ ప్రజలకు సగల హంగులతో కూడిన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటికే ఇల్లెందు వైద్యశాల కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తుందంటూ ప్రజలు పేర్కొంటుండటం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. అదే విధంగా ఇల్లెందు బస్‌డిపో నిర్మాణ పనులు సైతం పూర్తయ్యయని ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు కల్వకుంట్ల తారకరామారావుతో ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు.

ఏది ఏమైనా ఇల్లెందు ప్రధాన రహదారితో ఇన్ని రోజులు ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలకు ఉపశమనం కలగనుందని పేర్కొన్నారు. ప్రధాన రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకల సమయంలో అనేక అవస్థలు పడుతున్నారనే విషయాన్ని గమనించి ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలనే ధృడసంకల్పంతో నేడు భూమిపూజ సైతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

బస్‌డిపో ప్రారంభోత్సవానికంటే ముందే ప్రధాన రహదారి నిర్మాణం ఒక లేయర్‌తోనైనా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, జిల్లా రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావలి, డీ రచన రామకృష్ణ, ఏఈ శంకర్, కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలబడాలి: హరిసింగ్ నాయక్

ఇల్లెందు, ప్రభాతవార్త: మహిళలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ ఆర్థికంగా పురోగమించేందుకు చేయూతని అందించడమే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ లక్ష్మమని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు. హరిప్రియ ఫౌండేషన్‌లో శనివారం ఇండస్ట్రియల్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో మహిళలకు ఎంఎస్ఎంఈ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నియోజక వర్గంలోని మహిళలకు చేయూతనిచ్చేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళలకు మెరుగైన నైపుణ్యం కలిగిన టైలరింగ్ విభాగంలో శిక్షణ అందించి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి





ఎంఎస్ఎంఈ వారి సహకారంతో రూ.2 కోట్లు అతి త్వరలో గార్మెంట్స్, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తయారి చేయించి వారికి అండగా ఉంటామన్నారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని బాధ్యతో నమ్మకాన్ని నిలబెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెదాలని కోరారు. త్వరలోనే ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించ నున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ శివరాం ప్రసాద్, సీఐపీఈటీ కోచ్ కోఆర్డినేటర్ ఎస్.గోవింద్, కౌన్సిలర్లు సిలివేరి అనిత, జేకే శ్రీను, సిలివేరు సత్యనారాయణ, మనోహర్ తివారి, పెండ్యాల హరికృష్ణ, సుదీర్ తోత్లా, నూకల మురళీకృష్ణ, ఎంటెక్ మహేందర్, గిన్నారపు రాజేష్, సనా రాజేష్, సాతాల హరికృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

కామేపల్లి, జనవరి 21 (ప్రభాతవార్త): ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సత్వరమే చేపట్టాలని టీఎస్ యుటీఎఫ్ కామేపల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నర్సింహారావు,వట్టికొండ శ్రీనివాసరావు శనివారం డిమాండ్ చేశారు. బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.పండిట్, పీఈటీల అప్ గ్రేడేషన్, 10వేల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ల ప్రమోషన్‌లు చేపట్టాలని అన్నారు.గత ప్రపంచ తెలుగు మహాసభల సమయంలో పండిట్, పీఈటీల అప్ గ్రేడేషన్‌కు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో మొత్తం 10వేల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నియామకం చేపట్టాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని కూడా నియమించాలని కోరారు.అదే విధంగా పర్యవేక్షణ అధికారులు అయినటువంటి ఎంఈవో, ఉప విద్యా శాఖాధి కారుల ప్రమోషన్ నియామకం కూడా చేపట్టాలని రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా ప్రమోషన్లు బదిలీలు లేక అనేకమంది ఉపాధ్యాయులు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 317జీవో వలన నష్టపోయిన ఉపాధ్యాయులను, స్పౌజ్ టీచర్లను, ప్రాధాన్యత కలిగినటువంటి ఉపాధ్యాయుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమయాచారి, నల్లమోతు శ్రీనివాసరావు, కృష్ణానాయక్, విజయశ్రీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా నియామకాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో నెలకొల్పిన ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా విధులు నిర్వహించేందుకు ఉద్యోగాల నియామకాల కోసం ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన వెలువడింది. ఈ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకునేవారు జాతీయ మెడికల్ కౌన్సిల్, టీచర్స్ ఎలిజిబులిటి క్వాలిఫికేషన్ ఇన్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్ రెగ్యులేషన్ చట్టం 2002 నిబంధనలననుసరించి ఎంఎస్సీ నాన్ మెడికల్ విద్యార్హత కల్గి ఉన్నవారు మాత్రమే అర్హులు.




### రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త: ఈ నెల 29న కొత్తగూడెంలో జరిగే ఎస్‌సీసీడబ్ల్యుయు రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని టేకులపల్లి ఏరియా కార్యదర్శి రాయండ్ల కోటిలింగం పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని హైటెక్ కాలనీలో ఎస్‌సిసిడబ్ల్యుయు రాష్ట్ర 7వ మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మహాసభ 29న కొత్తగూడెంలోని ఉర్దుగర్‌లో జరుగుతుందని కార్మికులందరి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

### 108 పైలెట్లకు శిక్షణ పత్రాలు పంపిణీ



టేకులపల్లి, ప్రభాతవార్త: 108 వాహన పైలెట్లకు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ హైద్రాబాద్ నుంచి వచ్చిన వారితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరంలోని ఎం సి హెచ్‌లో ఉమ్మడి జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేంద్ర ఆధ్వర్యంలో ఇంస్ట్రక్టర్ గజేందర్,అరుణ్‌కుమార్, వెంకటేశ్వర్లు లు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కాలాని పూర్తి చేసిన వారికి మెడికల్ సర్టిఫికేట్‌ను శనివారం అందజేశారు.అందులో భాగంగానే టేకులపల్లి మండలానికి చెందిన 108 పైలెట్ కడుదుల వెంకట రామారావు, ఎల్.రమేష్‌లు సర్టిఫికేట్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో భద్రాద్రి ఈఎంఈ దుర్గా ప్రసాద్, 108 సిబ్బంది పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేత



కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో ఇటీవలన మరణించిన, గాయపడిన బాధిత కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఇన్సూరెన్స్ పత్రాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం అందజేశారు.ఇన్సూరెన్స్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలి



*మహబూబాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:*

ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాక ఆవిష్కరణ కొరకు ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించాలని, వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారుల అవార్డుల ప్రధానోత్సవాలపై జిల్లా అధికారులకు సూచనలు చేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ శాఖల శకటాల ప్రదర్శనకు జిల్లా అధికారులు, అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటుచేసుకోవాలన్నారు. స్వాతంత్ర్య కార్యక్రమాలను పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, శిక్షణ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవో కొమురయ్య, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

*మహబూబాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు పరీక్షలను నిర్వహించే సిబ్బంది సమర్ధవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాల పని తీరును సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలని కంటి వెలుగు పరీక్షలు నిర్వహించే సభ్యులు స్థానికంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, శిక్షణ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవో కొమురయ్య, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఉప వైద్యాధికారులు అంబాల అంబరీష, ఉమాగౌరి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మారని భరత్‌చందర్ రెడ్డి తీరు

### కాంగ్రెస్ పెద్దలకు బలరాం నాయక్‌ఫిర్యాదు

*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష హోదాలో కొనసాగుతున్న జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి తీరు పట్ల శనివారం హైద్రాబాద్‌లో గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ ఫిర్యాదు చేశారు. అలాగే గత కొంత కాలం నుండి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తన ఇంటి నుండే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఇటీవల మరోసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన భరత్ చందర్ రెడ్డి పాత విధానంలోనే అవలంభిస్తూ పార్టీ కొత్త, పాత అంటూ వర్గాలుగా విభజిస్తూ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను పార్టీ పదవులు కట్టబెడుతున్నారన్నారు. భరత్‌చందర్ రెడ్డి తన నివాసమైన గడిలో ఉన్నప్పుడే కార్యకర్తలు పోవాలే తప్ప మిగతా సమయంలో రావద్దనే సమాచారమిస్తున్నారని, అంతేకాకుండా జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరత్‌చందర్ రెడ్డి గడిలోకి పోవాలంటే కొంత ఇబ్బందిపడుతున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కులకు మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో అక్కడే ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో పాటు మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ చందర్ రెడ్డి తీరు ఇంకా మారలేదా అని అసహనం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రను మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని భద్రాచలం నుండి ప్రారంభించాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో పాటు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఇతర నాయకులు కోరినట్లు తెలిపారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 21, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో పిడి నర్మదకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి సౌకర్యాలు కల్పించాలని అందుకే మార్చి నెలలో 1, 2,3 తేదీలలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజన, మల్లికాంబ, ఇందిర, వసంత, సంధ్య, హిమబిందు, శ్రీలక్ష్మి, కనకలక్ష్మి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 21, ప్రభాతవార్త:*



ప్రభుత్వం మోటార్ రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా అనుబంధ సంఘ మహాసభను బానోత్ లచ్చిరాం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఫైనాన్సులు కట్టలేక కుటుంబ పోషణ భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఇప్పటికైనా మోటార్ రంగానికి ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేయాలని డిమాండు చేశారు. అనంతరం ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొలిపాక ఐలయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మకంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అల్లి యాకాంబ్రం, కోశాధికారి బుడిగె నాగరాజుతో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, శంకర్, అనిల్, రవి, భిక్షపతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల యొక్క సృజనాత్మకత శక్తిని వెలికితీయడానికి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఈ కార్యక్రమం చక్కటి అవకాశమన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాలోత్ శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనీష నిర్వహించారు. అదేవిధంగా 20 మంది ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధ చేసి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రంజాన్ అలీ, జలగం వీరస్వామి, కవిత, చాగంటి ప్రభాకర్, వెంకట రమణ, టి. మురళీధర్ స్వామి, మంజు భార్గవి, సువర్ణ, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.




## పరిధికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు :వైద్యాధికారి



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని ఆర్.యం.పిలు పరిధికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని మండల వైద్యాధికారిణిప్రియాంక హెచ్చరించారు. మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో ఒక ఆర్.యం.పి పై వచ్చిన పిర్యాదుతోశనివారం ఆ ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. తనిఖీలలో రోగులకు అవసరం ఉన్నా లేకున్నాఅధిక మోతాదులో ఇంజక్షన్లు ఇస్తున్నట్లు, ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు గుర్తించామని, బయో వేస్టును కూడాతొలగించటం లేదన్నారు. సదరు ఆర్.యం.పి కి షోకాజు నోటీసు ఇచ్చి ఇక్కడి పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ తనిఖీలలో స్థానిక యస్.ఐ విజయ,డి.పి.ఓ వెంకటేశ్వరరావు, హెచ్.యస్ నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:*

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జూనియర్, సీనియర్ల స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితియ స్థానాల్లో గెలుపొందిన వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నారు. వీరు ఈనెల 23వ తేదీ పాల్వంచలోని బోల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారని ఆర్ఐ టి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, హరిబాబు, భవాని, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్‌లు కోరారు. శనివారం తుర్కపల్లి మండలం బాబులానాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని, అద్దాలు, మందులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచ్ మాలోతు రమేష్‌నాయక్, ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటరన నర్సింహులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, బానోతు భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రేస్ నాయకులు



*వైరా, జనవరి21,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డులోని మాటూరిపేటలో శనివారం కాంగ్రేస్ నాయకులు రామ్మూర్తినాయక్, కట్ల రంగారావు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మాటూరిపేటలో ఇటీవల మరణించిన అబ్బూరి యాకోబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి యాకోబ్ కుమారుడికి అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన యామాల పరమేశ్వరరావును పరామర్శించి ఆర్థిక చేయూత అందించారు. పరామర్శించిన వారిలో కాంగ్రేస్ నాయకులు కట్ల సంతోస్, రేచర్ల రాముడు, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు, రేచర్ల పుల్లయ్య, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమళ్ళ రత్తయ్య, గుడిమళ్ళ భాస్కర్, యామాల భాస్కర్, పానెం భాస్కర్, గుత్తికొండ సుదర్శన్, యామాల కిరణ్, అంబడిపూడి నాగరాజు, పానెం బాలరాజు, బండ్ల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి బలోపేతానికి కృషి చేయాలి



*వైరా, జనవరి21,ప్రభాతవార్త:*

వైఎస్ఆర్‌టిపి బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పివి.ప్రసాద్, బూత్ కోఆర్డినేటర్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌టిపి అభివృద్ధే ధ్యేయంగా పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా బూత్‌స్థాయి నుండి పార్టీని పటిష్టపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు రేమళ్ళ రాము, వాకదాని శ్రీనివాసరావు, యూసుఫ్‌ఖాన్, ఏదునూరి అప్పారావు, షేక్ అన్వర్, జాన్‌పాషా, సాయి, వాసు, తరుణ్, నితిన్, అభి తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో సైబర్ క్రైమ్ రూ.2,03,829లు స్వాహా

*వైరా, జనవరి21,ప్రభాతవార్త:*

వైరాలో డాక్యుమెంటరీ రైటర్‌గా పనిచేస్తున్న కొమ్మినేని అశోక్ అకౌంటు నుండి రూ.2,03,829లు సైబర్ నేరగాళ్ళు స్వాహా చేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొమ్మినేని అశోక్ ఎస్‌బిఐ అకౌంటు ఉంది. ఎస్‌బిఐ సిబ్బంది మాట్లాడుతున్నామని, మీ క్రెడిట్‌కార్డు అప్‌డేట్ చేయాలని, మీ వివరాలు తెలపాలని అడగడంతో మోసం అని గ్రహించని అశోక్ వారికి బ్యాంకు ఐడి, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్ చెప్పి ఫోన్‌లోనే మాట్లాడుతుండగా రూ.59వేలు, రూ.55వేలు, రూ.49,989లు,రూ.19,920లు, రూ.19,920లు ఐదు దఫాలుగా అకౌంటులోని డబ్బులు కట్ కావడంతో మోసాన్ని గ్రహించిన అశోక్ వెంటనే స్థానిక బ్యాంకు వద్దకు వెళ్లి అకౌంటును హోల్‌లో పెట్టించాడు. విషయాన్ని సైబర్ క్రైమ్ నెంబర్ ద్వారా వివరించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



# చదువుతోనే విద్యార్ధులకు బంగారు భవిష్యత్




*కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

చదువుతోనే విద్యార్ధులకు బంగారు భవిష్యత్ లభిస్తుందని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ అమరబోయిన తిరపయ్య,ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు.పాఠశాలలో విద్యార్ధులు వారి తల్లిదండ్రులతో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు.బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండి పాఠ్యాంశాలను సక్రమంగా చదవాలనికోరారు.బంగారు భవితవ్యానికి బడి బాటలు వేస్తుందని ఈ నేపథ్యంలో అందరూ చదవి ఎదగాలని అన్నారు.సమావేశంలో విద్యార్ధుల నమోదు, నిలకడ, విద్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.అనంతరం ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీలను వారు పరిశీలించారు.ఈ సమావేశంలో విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్ధులకు సాయం




*కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో కామేపల్లి మండల పరిధిలోని కొత్తలింగాల, గరిడేపల్లి, గోవింద్రాల, బర్లగూడెం, నెమలిపురితండా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న 350మంది నిరుపేద విద్యార్ధిని విద్యార్ధులకు దుప్పట్లు, గిఫ్ట్ ఫ్యాకెట్స్, తినుబండరాలు, బొమ్మలను శనివారం పంపిణీ చేశారు.ఎంఈవో కె.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం ఎంఈవో మాట్లాడుతూ విద్యార్ధులు బాగా చదువుకొని తమ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు.గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, జెట్టి రాంబాబు, దీవెల కోటేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, డి.మాలిక, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, సంస్థ ప్రతినిధులు, మురళీకృష్ణరెడ్డి, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా మేధా టాలెంట్ టెస్ట్

*కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:*

అక్షర నిర్మాణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్ధులకు మహా మేధా జీకే టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు.ముఖ్య అతిథిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, సంస్థ అధ్యక్షులు మంచాల నాగరాజు, డైరెక్టర్ మంచాల నిర్మలరాజన్ గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు.స్టేట్ టాపర్ డి.లక్ష్మీదుర్గ టాలెంట్ స్కూల్ సత్తుపల్లికి రూ.10వేలు క్యాస్ ప్రైజ్, రాష్ట్ర మొదటి బహుమతి (సైకిల్) సిహెచ్‌హెచ్ సహస్ర టాలెంట్ స్కూల్ సత్తుపల్లి, ద్వితీయ బహుమతి (సైకిల్) ఆర్.రామ్‌ప్రసాద్ ఎక్స్‌లెంట్ గ్రామర్ స్కూల్ అచ్చంపేట, తృతీయ బహుమతి (సైకిల్) బిబిసార బ్రెయినీ స్టార్స్ స్కూల్ హైదరాబాద్ వారికి సంస్థ సర్టిఫికెట్‌తో పాటు మెమోంట్‌ను అందించారు.రాష్ట్ర స్థాయి పోటీ పరీక్ష రాసిన వారికి సర్టిఫికెట్, మెమోంట్స్ ను అందించారు.విద్యార్ధులు అంకితభావంతో చదివి జీకె వంటి కాంఫిటీషన్స్‌లో పాల్గొనటం మేధస్సును పెంపొందించుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు.అక్షర నిర్మాణ ఫౌండేషన్ వారిని పాఠశాలల కరస్పాండెంట్స్ అభినందించారు.





# గిరిజనులకు రగ్గుల పంపిణీ



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 21*

సింగరేణి మండలం రావోజితండా పంచాయతీ మల్లన్నగూడెంలో 50 మంది గిరిజనులకు కారేపల్లి ఎస్ఐ పి రామారావు సహకారంతో శనివారం రగ్గులు చేతన్ ఫౌండేషన్ సహకారంతో అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చలి తీవ్రత దృష్ట్యా వృద్ధులకు రగ్గులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికం అవుతున్నాయని, ఈ క్రమంలో ఆన్‌లైన్ మోసాలను నియ ంత్రించే ప్రయత్నంలో పోలీసుల ద్వారా తగు సమాచారాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. అత్యవసర పరిస్తితుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా డయల్ 100 ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆపద సమయంలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావోజితండా సర్పంచ్ బానోతు పద్మా మోహన్, ఉపసర్పంచ్ చింతల మల్లేశ్వరీ, గ్రామస్తులు బుచ్చయ్య, శివ, పొదివి నాగేశ్వరరావు, పొదెం రామ్మూర్తి, రాజయ్య, బుచ్చయ్య, చేతన్ ఫౌండేషన్‌సభ్యులు నవీన్, రషీద్ పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 21*

అంన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయడంతోపాటు సమయ పాలన పాటించాలని అంగన్వాడీ సూపర్వైజర్ కల్తీ పుష్పావతి అన్నారు. మండల పరిధిలోని పేరుపల్లిలో శనివారం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిజిటివో ఆదేశానుసారం అంగన్వాడీ కేంద్రం ప్రారంభించగానే ఎన్ఎహెచ్‌సిఎస్‌మొబైల్ యాప్‌లో టీచర్, ఆయా హాజరును సబ్మిట్ చేయాలన్నారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లులు, పిల్లల రోజు వారి హాజరును సబ్మిట్ చేయాలన్నారు. ప్రతినెల 1 నుండి 5 వరకు ఆయా కేంద్రాలకు వస్తున్న పిల్లల బరువులు తీసి పోషణ్‌ట్రాకర్‌మొబైల్‌లో గ్రోత్ వేసి సబ్మిట చేయాలన్నారు. .

## పలువురి నేతల సంతాపం

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 21*



బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్ సోదరుని కుమారుడు ఇటీవల మృతి చెందగా మండల బిఆర్ఎస్ నేతలు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాతా మధును ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, వెంకట అప్పారావు, పోట్ల శ్రీను, బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య పాల్గొన్నారు.

### కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి

# రూ. 10 కోట్లు కేటాయించడం పట్ల హర్షం

**- కల్లూరు మండలానికి నెల రోజుల్లో రూ. 65 కోట్ల నిధులు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం**
**- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**
**- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం, పుష్పాభిషేకం**
**- ఎమ్మెల్యే సండ్రకు గజమాల, దుశ్శాలువాలతో సత్కారం...**

*కల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మేజర్ గ్రామపంచాయితీ సత్వర అభివృద్ధి కొరకు రూ. 10 కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతగా పట్టణ ప్రజలు, పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొనగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూల జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రని గజమాలతో, దుశాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నియోజకవర్గంలో పలువురు పెద్దలు, ప్రముఖులు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారు చూపిన మార్గంలో వారి అడుగు జాడల్లో పయనిస్తూ మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం, ప్రజలందరి సహకారంతో కృషిచేస్తున్నానని తెలిపారు. అందులో భాగంగా సీఎం కేసీఆర్ సత్తుపల్లి మున్సిపాలిటి అభివృద్ధికి రూ. 30 కోట్లు, కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి రూ. 10 కోట్లు కేటాయించడం హర్షణీయం అన్నారు. జిల్లాలో ప్రతి పంచాయితీకి రూ. 10 లక్షల



చొప్పున కేటాయించడం జరిగిందని అన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా గ్రామీణ పంచాయితీల అభివృద్ధి కొరకు రూ. 4.25 కోట్లు నిధులు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేస్తూ ఆయా పనులు ఈ ఫిబ్రవరి 10 కెల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో ఎస్సీ కాలనీల్లో రూ. 5 కోట్లతో కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. సింగరేణి నిధుల ద్వారా మండలంలో పలు సీసీ, బిటి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఇలా ఒక నెల రోజుల వ్యవధిలో కల్లూరు మండలంలో రూ. 65 కోట్లు నిధులు కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న, అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలు యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కుల, మత వర్గాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. నిరంతర అభివృద్ధికి కృషిచేసే కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కినేని నీరజ రఘు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, నాయకులు యాకుబ్ అలి, బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, సయ్యద్ అలీ, మైనీడిరాజా, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు చారుగుండ్ల అచ్యుతరావు, వెంకటేశ్వరరావు, మురళి, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, పాస్టర్ పి. యేనోష్‌కుమార్, జి. జర్నియాబాబు, ఎండి. సుదర్శనం, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, ఇమ్మడి పెద్ద వీరభద్రరావు, మేకల కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బన వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి ఖమ్మం పుల్లారావు, సర్పంచ్‌లు అంకిరెడ్డి అనూష వెంకటరెడ్డి, రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, గొల్లమందల ప్రసాద, సరాబు వెంకటేశ్వరరావు, నీలాద్రి డైరెక్టర్ బానోతు బాలు, పోట్రు కిరణ్, చారుగుండ్ల కిరణ్, సందీప్, సీహెచ్. కిరణ్, ఏనుగుల అంజి తదితరులు పాల్గొన్నారు.







## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర

*తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఇటీవల అన్నప్రాసన జరిగిన చిన్నారి మేడి కేతన్ సిద్ధార్థ మౌర్య (రావణ్)ను శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు అయిన నీటి పారుదల శాఖ ఎఇ మేడి అప్పారావు, పంచాయితీ కార్యదర్శి సావిత్రి దంపతులు ఎమ్మెల్యే సండ్రను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దివ్యాంగుడైన అద్దంకి నరసింహారావుకు ఎమ్మెల్యేతో పాటు అప్పారావు, సావిత్రి దంపతుల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు



దుగ్గిదేవర వెంకటలాల్, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, వార్డు సభ్యుడు అద్దంకి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకుడు మేడి కృష్ణ (పెద్దబ్బాయ్) తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త*

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఆదివారం (నేడు) ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 3.00ల వరకు తల్లాడ, నారాయణ పురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందని విద్యుత్‌శాఖ ఎఇ రాజేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించాలి

*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ రైల్వే పాసులు ఇప్పించే విధంగా పార్లమెంటులో ప్రస్తావించాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవితకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందచేశారు.

## వృత్తిపట్ల నిబద్ధత సేవా భావం కలిగి ఉండాలి

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

దస్తావేజు లేఖరులు వృత్తి పట్ల నిబద్దత,సేవా బావం కలిగి ఉండాలని ఉద్దేశ పూర్వకంగా తప్పులకు పాల్పడి ఉద్యోగులను ప్రజలను ఇక్కట్లపాలు చేయరాదని తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ ,స్టాంపులశాఖ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ,టిఎన్‌జి జిల్లా అద్యక్షులు ,ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్లరవి అన్నారు.శనివారం జిల్లాదస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ,డైరీని అవిష్కరించారు. మహబూబాబాద్‌లోని దస్తావేజు లేఖరులు ఐకమత్యంగా కలిసిమెలిసి ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అబినంద నీయమన్నారు. జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అద్యక్షుడు రావనబోయిన ప్రకాశ్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ బి రాజేష్,దస్తావేజు లేఖరులు అష్రప్,శ్రీధర్, యశ్వంత్, భరత్ ,సురేష్, మురళీ, అనిల్‌రెడ్డి, రాము,పృద్వీ, లింగమూర్తి,జనార్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.




## ఎస్సీ, ఎస్టీలకు ప్రతి నెలా సబ్సిడిని అమలుచేయాలి



*కల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త*

ఎస్సీ, ఎస్టీలకు ప్రతి నెలా సబ్సిడిని అమలుచేయాలని టిపిసిసి రాష్ట్ర డిపిటి కన్వీనర్ కొండూరి కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన కార్యక్రమంలో కల్లూరు ఎంపిటిసి, టిపిసిసి రాష్ట్ర డిపిటి కన్వీనర్ కొండూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 100 యూనిట్ల లోపులో విద్యుత్‌ను వినియోగించే ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడిని ప్రకటనలకు మాత్రమే పరిమితం చేయకుండా సబ్సిడి ప్రతి నెలా వచ్చే బిల్‌లో అమలుచేసి, అట్టి వారికి జీరో బైల్స్ వచ్చేలా చూడాలని విద్యుత్ మండలి చైర్మన్‌ను కోరారు. పేద ప్రజలపై భారం మోపుతున్న ఏసిడి డిపాజిట్ బిల్లులను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కాంతయ్య



*పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త*

మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన మేకతోట్టి కాంతయ్య నియమితులైన సందర్భంగా పార్టీలకతీతంగా శనివారం పెనుబల్లి మండల నాయకులు, కుల నాయకులు, గ్రామ పెద్దలు హర్షిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. వార్డు స్థాయి నుంచి జాతీయ స్థాయికి చేరుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మరెన్నో పదవులు అలంకరించి, ప్రజల మనసులలో స్థిర స్థాయిగా నిలవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర భూపాల్‌రెడ్డి, భూక్యా ప్రసాద్, వి. నిరంజన్, వి. చంద్రశేఖర్, ముత్తం సత్యం, నీలాద్రి డైరెక్టర్ వంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్డింగ్ వర్కర్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



*పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వెల్డింగ్ వర్కర్ శంకర్ కుటుంబానికి శనివారం రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి 27వ తేదీ వరకు శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలు

## -శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి వెల్లడి





*నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాగం, భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం, స్థానిక శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి శనివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 8గంటలకు గోపూజ, శ్రీసీతారామచంద్ర స్వామి అభిషేకములు, ఉదయం గంటలు 8-30 నిమిషాలకు నగర సంకీర్తన, ఉదయం గంటలు 9-30 నిమిషాలకు శ్రీభక్తరామదాసు కాంస్య విగ్రహం కు వేదపండితులతో అభిషేకములు, పూజలు, ఉదయం 10గంటలకు శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవముల ప్రారంభోత్సవ సభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, స్థానిక పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, ఎక్సైజ్, యువజన, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తుశాఖా మాత్యులు వి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపిలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారధి, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్, కరీంనగర్ జిల్లా కలక్టర్ ఆర్.వి.కర ్ణన్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, భద్రాది శ్రీసీతారా మచంద్ర స్వామి దేవాల యం కార్యనిర్వాహణా ధికారి బి.శివాజి, సిఎం కార్యాలయ పౌరసంబంధాలశాఖ అధికారి వనం జ్వాలా నర్సింహరావు, సిఎం కార్యాలయం ఓఎస్‌డి దేవపతి శ్రీనివాసు, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధుసూదన్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరౌతారని ఆయన చెప్పారు. అనంతరం శ్రీభక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టి గానం, సంగీతాభిమానుల చేత రామదాసు కీర్తనల గానం, భజనలు, సంగీత, నృత్య కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. అలాగే, 26వ తేదీన భజనలు, రామదాసు కీర్తనల గానం, నగర సంకీర్తన, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాక, 27వ తేదీన సంగీత కార్యక్రమాలు, భజనలు, ప్రవచనాలు, రామదాసు కీర్తనల గానం, సాయంకాలం సభకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగా విచ్చేయనునన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంగీతాభిమానులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు, అర్చకులు సౌమిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధు కుటుంబానికి పరామర్శలు





*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :* బెంగుళూరు నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు తాత విశ్వేశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడైన తాత నిఖిల్ బెంగుళూరులో సాఫ్ట్ వేర్ కంపెనీలో విదులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిఖిల్ మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, సత్తుపల్లి శాసన భ్యులు సండ్ర వెంకటవీరయ్య, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాత మధు ఆయన సోదరుడు విశ్వేశ్వరరావు నాగమణి దంపతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య జేసీ మధ/సూదన్, నాయకులు కొండబాల కోటేశ్వరరావు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, దూదిమెట్ల శ్రీనివాస్, వార్డు మెంబర్ చామకూరి కిరణ్, తహాశీల్దార్ డి పుల్లయ్య, ఎంపీడీవో జయరాం నాయక్, పంచాయితీ కార్యదర్శి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం



*ఆలేరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:* ఆలేరు పట్టణ కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన వక్ఫ్ బోర్డు భూములను అనకృతం కాకుండా రక్షించాలని కోరుతూ ఆలేరు కొలనుపాక ముస్లిం అవాజ్ సంఘంల ఆధ్వర్యంలో శనివారం స్థానిక రహదారి బంగ్లా నుండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రజాదర్బాల్లో ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 1647 లోని 13 ఎకరాల 38 గుంటలు వక్ఫ్బోర్డు భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ భూమి విషయంలో హైకోర్డు తీర్పు వగ్ఫోర్డు అనుకూలంగా ఉన్నప్పటికి తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివలన కోట్లాది రూపాయల విలువగల వక్ భూమి అన్యాక్రాంతమవుతుందని ఇట్టి విషయమై ఆలేరు ఎమ్మెల్యే స్పందించి భూమిని కాపాడాలని భూ కబ్జాలకు పాల్ప డుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో భూపాల్‌రెడ్డి ఫోన్లో మాట్లాడి ఇట్టి విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సి ందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎంఏ ఎజాస్ ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి సలీం, మాజీ ఎంపీటీసీ ఎండి బైనోద్దీన్, గ్రామ మస్జిద్ అద్యక్షులు సయ్యద్, మజర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు జూకంటి పౌలు, ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి బద్రుద్దీన్, ఎండి రఫీ, ఎండి అఖిల్, ఎండి గౌస్, ఎండి మహమ్మద్, పెరోజ్ రసూల్, ఎండీ ఖలీల్, కొలనుపాక గ్రామ ముస్లింలు మొహమ్మద్, ఉస్మాన్, ఎండి ఇమ్రాన్‌ఖాన్, సయ్యద్, అక్బర్, ఎండి పాషా, మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ నయీామ్, మహమ్మద్ రసూల్, ఇమ్రాన్, మహమ్మద్ సమీర్‌గౌస్, పాషా, అన్వర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ రామకృష్ణ దేవా లయంలో శివ స్వాముల సన్నిదానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు ఎస్ఎస్ఆర్‌వై బిల్డర్స్ సహకారంతో సమకూర్చిన అన్నదానంను చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన పోషకులు సుబ్రమాణ్యం, సురేందర్‌బాబు, రాములు, యాకుబ్, శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నరసింహా, శ్రీరాములు, తోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### -డాక్టర్ వడ్డేపల్లి రవి

*నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:*



నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి సైదులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, చేను లత అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి మృతుల కుటుంబాలను సందర్శించి వారి మరణానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూజుల వీరయ్య, కన్నెబోయిన వెంకటబిక్షం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దశరథ కొమ్ము యాగస్వామి, ఆవుల నరేస్, కొల్లిపాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## కందగట్ల పాఠశాలలో స్వపరిపాలన

*ఆత్మకూర్‌ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కందగట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. 5గురు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేశదారణతో విధులు నిర్వర్తించారు. శృతి, శరణ్య, స్పందన, రమ్య, స్రవంతిలు అది .కారులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్‌లు పంపిణీ



*ఆత్మకూర్‌ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:* మండల పరిధిలోని గట్టికల్ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి విద్యార్థిని చిన్నారి బండగొర్ల భవ్యశ్రీ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి కీశే బండగొర్ల సుధాకర్ జ్ఞాపకార్థం శనివారం పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరుపారాణి, ఉపాధ్యాయులు రంగా జగన్, చిన్నారి తల్లి బండగొర్ల సుమలత తదితరులు పాల్గొన్నారు

# అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు

ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాని అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఇందుకై ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు శనివారం పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఐడీఓసిలోని సమావేశ మండలంలో వివిధ శాఖల అదికారులు, ఉద్యోగులకు అవినీతి, వరకట్నం, భ్రూణహత్యల నివారణకు జిల్లా కలెక్టర్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమావేశంలో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీలతో ఉంటే సమాజం కూడా అదే రకమైన వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. అందరూ నీతి నిజాయితీలతో పనిచేస్తే సమాజం అటువంటి పరిస్థితులే అందరికి కల్పిస్తుందని దీంతో సమాజమంతా సుఖసంతోషాలతో నిండిపోతుందన్నారు. ఏ విత్తనం వేస్తే అదే చెట్టు మొలకెత్తుతుంనే సామెతను ఉటంకిస్తూ న్యాయమూర్తి అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ముందు వ్యక్తి అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలెగ్జాండర్ చివరి మాటాలను ఉటంకిస్తూ, వెళ్లేప్పుడూ ఏమి పట్టుకుపోలేమని, డాక్టర్లు మనలను కాపాడలేరని, సంపాదించినదంతా



మన వెంట రాదన్నారు. మనం మంచిగా ఉంటే మంచితనానికి ప్రతిగా మంచితనమే లభిస్తుందన్నారు. న్యాయమూర్తుల ఒకానొక సమావేశంలో ఒక కేరళ న్యాయమూర్తి తమ రాష్ట్రంలో అవినీతి ఉండదని సగర్వంగా ప్రకటించారని, అటువంటి ఉత్తమ లక్ష్యం దిశగ మనందరం పయనించాలని ఆయన ఉద్బోదించారు. భ్రూణ హత్య మహాపాపమని, అధి నేరమని అన్నారు. ఆడపిల్లని కాపాడుకోవాలన్నారు. భ్రూణ హత్య చేస్తే శిక్షించబడతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమయ్ మాట్లాడుతూ.... దేశంలో టాప్ 5వ్యక్తుల్లో మనమున్నామని, 95శాతం వాళ్ళ డబ్బుతో మనం ఈ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఆశ మానవ స్వభావమని అదే అవినీతికి మనిషిని ప్రేరేపిస్తుందన్నారు. మనిషజ యొక్క వ్యక్తిత్వం వెలకట్టలేనిదని కాబట్టి అవినీతికి పాల్పడి, దానికి విలువ నిర్ణయించవద్దని ఆయన కోరారు.

విలాసవంతమైన జీవితంలో సౌకర్యం ఉండవచ్చేమో కాని నీతివంతమైన జీవితంలో సంతృప్తి నిశ్చయంగా ఉంటుందన్నారు. మనిషికి గౌరవప్రదమైన జీవితం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. బధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మనం తప్పు చేస్తే సమాజం సహించదని ఆయన అన్నారు. ధైర్యంగా ఉండాలంటే తప్పు చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. నేను అమ్మకానికి లేను నా విలువ అమూల్యమని అనుకుంటే అవినీతికి పాల్పడమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, న్యాయమూర్తులు ఎన్ సంతోష్‌కుమార్, ఎంఎ జావిద్‌పాషా, ఆశారాణి, ఆశాలత, మౌనిక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్‌ర, ఐడీవోసికి వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, ఐడీఓసి ప్రత్యేకతలు వివరించారు. మూడు ఫ్లోర్లలో ఉన్న అధికారులు, సిబ్బంది కార్యాలయాలను చూపించారు. ఐడీవోసిలో40శాఖల కార్యాలయాలు నిర్వహణలో ఉన్నట్లు 1000మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు కలెక్టర్ ప్రధాన న్యాయమూర్తికి వివరించారు.

# కంటివెలుగు ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:



కంటి వెలుగు ప్రత్యేక క్యాంపులు నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాంతికుమారి హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహణ బావుందని అభినందించారు. అనంతరంవైద్య, పంచాయతీ అధికారులతో కంటి వెలుగు క్యాంపులు, క్యాంపుల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత రెండు రోజులుగా 12,235 మందికి పరీక్షలు చేశారని, వారిలో రీడింగ్ సమస్య ఉన్న 4522 మందికి వెంటనే కంటి అద్దాలు ఇచ్చారని, 1879 మందికి ప్రత్యేకంగా కళ్లజోళ్లకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. డీఎంహెచ్‌వో శిరీష, డీపీవో రమాకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఈఈ పరీక్షకు అభ్యర్ధులు సకాలంలో చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం నిర్వహించనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్పీఎస్సీ నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ పరీక్ష కోసం జిల్లాలో 6664 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారని వీరి కోసం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు ఇంకనూ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోనని వారు డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 22న ఉదయం, సాయంత్రం నిర్వహించు ఈ పరీక్షకు ఉదయం స్టేషన్‌లో 9:45గంటలకు, మధ్యాహ్నం స్టేషన్‌కు 2:15గంటలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేయబడతాయని, ఆ తర్వాత విద్యార్థులు ఎవరిని కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమంతించబడరని ఆయన తెలిపారు. మోడల్ ఓఎంఆర్ షీట్‌లో టబ్లింగ్ ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ జవాబు పత్రంలో తప్పు బబ్లింగ్ కాకుండా నివారించాలన్నారు. అస్పష్టమైన ఫోటో/చిన్న ఫోటో/ఫోటో లేకుండా లేదా సంతకం లేకుండా హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న అభ్యరుధ్రలు గెజిటెడ్ అధికారి చేత ధృవీకరించబడిన మూడు పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని, పరీక్ష హాల్‌లోని ఇన్విజిటర్‌కు అప్పగించిన తర్వాత అభ్యర్థిని పరీక్షకు అనుమతించబడునని ఆయన అన్నారు. అభ్యరుధ్రలు ఐడెంటిటికి తప్పనిసరిగా ఆధార్/డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు, ఓటర్ ఐడి, బ్యాంకు పాస్‌బుక్ మొదలైన వాటిలో ఏదో ఒకటి తప్పనిసరిగా పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాద్రి రామయ్యను సేవలో బిజేపీ జాతీయ, రాష్ట్ర నేతలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి అరవింద్‌మీనాన్, బిజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి దర్శించుకున్నారు. వీరు భద్రాచలం చేరుకోగానే బిజేపీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా, భద్రాచలం డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దేవస్థానంకు చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా





అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించిననంతరం అంతరాలయంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. స్వాగతం పలికిన బిజేపీ నేతలలో రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహరా, జిల్లా కార్యదర్శి నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరు సతీష్, నియోజకవర్గ ఇంచార్జ్ త్రినాధరావు, కే.రమేష్, ఎం.రామలింగేశ్వరరావు, భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీ.సీ.కేశవ్, గిరిజన మోర్చా మండల అద్యక్షుడు పేరం ఉపేందర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు వి.క్రాంతిబాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జయరాజు, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.కోటేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరును అద్దంలా తయారు చేస్తా

## -రూ.2.60 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:

మణుగూరును అద్దంలా తయారు చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యఓఉలు రేగా కాంతారావు



అన్నారు. ఆయన మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రూ.2.60 కోట్ల వ్యయంతో చేపట్టబోతున్న సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్లు, రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులను ఆర్అండ్‌బీ, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తామని అన్నారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అహర్నిషలు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, జావీద్‌పాష, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.